epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily | తెలుగు దినపత్రిక

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

శనివారం | 22-08- 2026 | సంపుటి: 17, సంచిక: 140, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## మంత్రి కొండా సురేఖను

# బర్తరఫ్ చేయండి

కాంగ్రెస్ లో ముదురుతున్న మంత్రి కొండా సురేఖ వివాదం

కొండా సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

చెట్టు మీద ఉండి.. ఆ చెట్టు కొమ్మనే నరుక్కునే వైఖరి సరికాదు

సుస్మిత వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు బలం

సీఎం మూల్యం చెల్లిస్తుంటే.. మీరు ఎంజాయ్ చేస్తున్నారు

కొండా కుటుంబం..

కాంగ్రెస్ పార్టీకి తలనొప్పి

### కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్



హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాకలం) :

కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వివాదం మరింత ముదురుతోంది. సురేఖ వివాదంపై సీఎల్పీ వేదికగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మీడియా సమావేశం నిర్వహించారు. సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్ పెట్టారు. మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని సీఎల్పీ సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్ చేస్తున్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలను తల్లి సురేఖ ఖండించక పోవడాన్ని ఎమ్మెల్యేలు తప్పుబట్టారు. మంత్రిగా ఉంటూ.. కుమార్తె వ్యాఖ్యలతో సంబంధం లేదని ఎలా చెప్తారు?, కుమార్తె మాట్లాడితే మంత్రిగా ఉన్న తల్లికి సంబంధం ఉండదా? అని ప్రశ్నించారు.

తరువాయి 2వ పేజీలో...

## అమెరికా పర్యటన

# కొనసాగించండి

### అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

నా పర్యటనకు రాజకీయ కోణంలోనే అనుమతి నిరాకరణ

రాజకీయ కోణంలో పర్యటనను అడ్డుకోవడం దిగ్భ్రాంతికి గురిచేసింది

నా విదేశీ పర్యటన వికసిత్ భారత్ కు దోహదపడుతుందని భావించా

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాకలం) :

అమెరికా పర్యటన కొనసాగించాలని అధికారుల బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని ఎంవోయూలు యథాతథంగా చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్సిటీలతో భాగస్వామ్య ఒప్పందాలను ఖరారు చేసుకోవాలని ఆదేశించారు. తన పర్యటనకు రాజకీయ కోణంతో అనుమతి నిరాకరించబడిందని సీఎం ఆరోపించారు. రాజకీయ కోణంలో పర్యటనను అడ్డుకోవడం దిగ్భ్రాంతికి గురిచేసిందని రేవంత్ రెడ్డిఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర నూతన విద్య విధానాన్ని అమలు చేయడం, తెలంగాణకు అత్యుత్తమ విద్యాసంస్థలు తీసుకురావడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దు**

కేంద్రం విధానం, ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం యూకే, అమెరికా పర్యటనలకు అనుమతి కోరగా, కేవలం యూకే పర్యటనకు మాత్రమే కేంద్రం అనుమతి ఇచ్చింది. అధికారిక ప్రతినిధి బృందం యూకే చేరుకున్న తర్వాత అమెరికా పర్యటనకు




అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను తెలంగాణకు, హైదరాబాద్‌కు తీసుకురావడం, యువతకు ప్రపంచ స్థాయి విద్య,

తరువాయి 2వ పేజీలో...

## భూ రీ సర్వేతో సమస్యలకు

# శాశ్వత పరిష్కారం

### అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు



నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీకి తొలి దశలో రూ.32 కోట్లతో మౌలిక వసతులు

రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు మంత్రి పొంగులేటి ఆదేశం

ధర్మపురి రెవెన్యూ డివిజన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి – మంత్రి అడ్లూరి

నూకలపల్లి కాలనీని అన్ని వసతులతో అభివృద్ధి చేయాలి – ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజాకలం)

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, మేడిపల్లి సత్యం, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, హౌసింగ్ ఎండీ గౌతమ్, కలెక్టర్ బి. సత్యప్రసాద్ తదితరులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో గత ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనను నిర్లక్ష్యం చేసిందని పొంగులేటి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి దశలో రూ.32 కోట్లతో తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించామని తెలిపారు. రెండో దశలో పాఠశాల ఏర్పాటుకు త్వరలో నిధులు విడుదల చేస్తామని చెప్పారు. కాలనీలో రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని స్పష్టం చేసిన మంత్రి, మరోసారి పత్రికా ప్రకటన ఇచ్చి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ రీ సర్వే చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ సర్వే నిర్వహిస్తున్నామని, అనంతరం అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తామని తెలిపారు. నకిలీ పాస్‌పుస్తకాలను గుర్తించి రద్దు చేస్తామని పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూకలపల్లి

తరువాయి 2వ పేజీలో...

## పార్టీ ఫిరాయింపు కేసు... సెప్టెంబర్ 16న

# తుది తీర్పు



స్పీకర్ నిర్ణయాలను సవాల్ చేస్తూ బీఆర్ఎస్, బీజేపీ నేతల పిటిషన్లు

అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామంటున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలు

అనర్హత వేటు పడుతుందా? తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాకలం) :

తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలం గా తీవ్ర చర్చకు దారితీస్తున్న ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు కీలక దశకు చేరుకుంది. ఈ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. దీంతో ఈ కేసులో తుది తీర్పును 2026 సెప్టెంబర్ 16న వెల్లడించనున్నట్లు న్యాయస్థానం నిర్ణయించింది. హైకోర్టు తీర్పు కోసం రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందా? లేక స్పీకర్ నిర్ణయాలే కొనసాగుతాయా? అన్న అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి ఎన్నికై అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని గతంలో పిటిషన్లు దాఖలయ్యాయి. దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, కడియం శ్రీహరి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, టీ. ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకటరావు, సంజయ్ కుమార్‌లకు సంబంధించిన అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. స్పీకర్ ఇచ్చిన ఆ నిర్ణయాలను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జీ జగదీశ్ రెడ్డి,

తరువాయి 2వ పేజీలో...



## రాయదుర్గంలో ఎకరా

# రూ.264 కోట్లు

5.25 ఎకరాల ఒక్క ప్లాట్‌తో టీజీఐఐసీకి రూ.1,386 కోట్ల భారీ ఆదాయం

గత మేలో నమోదైన ఎకరాకు రూ.237 కోట్ల రికార్డు బద్దలు

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాకలం) :
హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో భూముల ధరలు ఆకాశాన్నంటు తున్నాయనే మాటకు రాయదుర్గం తాజా వేలం మరోసారి నిదర్శనంగా నిలిచింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన ఈ-వేలంలో ఎకరా భూమి ఏకంగా రూ. 264 కోట్ల ధర పలికి సరికొత్త చరిత్ర సృష్టించింది. హైదరాబాద్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యధిక భూ ధరగా ఇది నిలవడం విశేషం. మొత్తం 5.25 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఒక్క ప్లాట్ విక్రయం ద్వారానే టీజీఐఐసీకి రూ. 1,386 కోట్ల భారీ ఆదాయం సమకూరింది.

తరువాయి 2వ పేజీలో...

## మహానటి షావుకారు

# జానకి ఇక లేరు

### ఏడు దశాబ్దాల సినీ ప్రస్థానంలో 400కు పైగా చిత్రాల్లో నటన
### తెలుగు, తమిళ, కన్నడతో పాటు పలు భాషల్లో తనదైన ముద్ర
### జానకి మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రముఖుల తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాకలం) :
భారతీయ సినీ చరిత్రలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న మహానటి, పద్మశ్రీ షావుకారు జానకి ఇకలేరు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో ఆమె గురువారం తుదిశ్వాస విడిచారు. చిన్ననాటి నుంచే నాటకాలతో కళా ప్రస్థానాన్ని ప్రారంభించి, దాదాపు ఏడు దశాబ్దాల పాటు వెండితెరపై అద్భుత నటనతో ప్రేక్షకులను అలరించిన ఆమె మరణం సినీ పరిశ్రమను విషాదంలో ముంచెత్తింది. ఆమెతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఘనంగా నివాళులర్పించారు. 'షావుకారు' చిత్రంలో తన అసమాన నటనతో ప్రేక్షకుల మన్ననలు పొందిన జానకి.. ఆ సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకుని 'షావుకారు జానకి'గా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోనే కాకుండా హిందీ, మలయాళ చిత్రాల్లోనూ నటించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు.



దాదాపు 400కు పైగా చిత్రాల్లో కథానాయికగా, సహాయ నటిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలకు ప్రాణం పోశారు. షావుకారు జానకి మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

### కలం కౌంటర్



## ఎల్‌నినో సవాళ్లను

# సమిష్టిగా ఎదుర్కొందాం

ఎల్‌నినో సవాళ్లను విపత్తుగా కాకుండా అవకాశంగా మార్చుకోవాలి

అక్టోబర్, నవంబర్ నెలలు అత్యంత కీలకం..

పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాకలం) :
ఎల్‌నినో ప్రభావంతో రానున్న సవాళ్లను ముందుగానే గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని పలువురు మంత్రులు అధికారులకు సూచించారు.

తరువాయి 2వ పేజీలో...



# మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయండి

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సొంత పార్టీ నేతలు అండగా ఉండాలని కోరారు. సొంత పార్టీలో ఉంది.. సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిచడం సరికాదని హితవు పలికారు.

**కుమార్తె వ్యాఖ్యలతో తల్లి మంత్రి పదవికి గండం**

కుమార్తె వ్యాఖ్యలతో తల్లి మంత్రి పదవికి గండంగా మారిందని పార్టీ వర్గాలు అంటున్నాయి. తన కూతురు సుస్మిత మాట్లాడిన మాటలను కొండా సురేఖ ఖండించాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఏదైనా ఉంటే సీఎల్పీ సమావేశం, పీసీసీ సమావేశంలో మాట్లాడాలని సూచించారు. సీఎం, పార్టీ గురించి ఇలా బహిరంగంగా మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. కొండా సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలిపారు. సీఎం పై ఎవరు తప్పుడు ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు. పార్టీలోనూ ఉంటూ సీఎం నిర్ణయాన్ని తప్పుపట్టడం సరికాదని పేర్కొన్నారు. చెట్టు మీద ఉండి.. ఆ చెట్టు కొమ్మనే నరుక్కునే వైఖరి సరికాదని ఎమ్మెల్యేలు హెచ్చరించారు. సుస్మిత వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు బలం ఇచ్చినట్లు అవుతుందని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని కొండ సురేఖ చెప్పడం సరికాదన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో సంబంధం లేకుంటే కొండా సురేఖ ఖండించాలని డిమాండ్ చేశారు. మీ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని, సీఎం మూల్యం చెల్లిస్తుంటే మీరు మాత్రం ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. కొండా కుటుంబం భాష ఎప్పుడూ పార్టీకి తలనొప్పిగానే ఉందని తెలిపారు. కొండా సురేఖ గతంలోనూ నోరుజారి పార్టీకి ఇబ్బంది తెచ్చారని ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఇలా మాట్లాడే వారిపై ఏఐసీసీ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు కష్టపడ్డారని తెలిపారు. సీఎం పై అనవసర ఆరోపణలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్న ఎమ్మెల్యేలు పార్టీకి తలనొప్పిగా మారిన వ్యక్తులను పదవుల నుంచి సీఎం తప్పించాలని కోరారు. సీఎంను బలహీనపరచాలనే ప్రతిపక్షాల ఆలోచనలను వీరు అమలు చేస్తున్నారని విమర్శించారు. సీఎం, ప్రభుత్వాన్ని బలహీనపరిచే వారిపై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని కోరారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా.. ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కి ప్రజల్లో బలం ఉన్నంత వరకు ఎవరూ ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని విమర్శించిన వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చి సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఫిరాయింపుల తీర్పు

మొదటి పేజీ తరువాయి...

కేపీ వివేకానంద, కే. సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సీహెచ్ ప్రభాకర్, పాడి కౌశిక్ రెడ్డి, అలాగే బీజేపీ శాసనసభా పక్షనేత మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ తరఫున సీనియర్ న్యాయవాదులు కే. వివేక్ రెడ్డి, గండ్ర మోహన్ రావు కీలక వాదనలు వినిపించారు. పిటిషన్లను కొట్టివేయడానికి స్పీకర్ పరిగణనలోకి తీసుకున్న ఆధారాలను పిటిషనర్లకు పూర్తిస్థాయిలో అందజేయలేదని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి, అనంతరం మరో పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తే లేదా ఆ పార్టీ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటే, అది స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నట్లుగా పరిగణించవచ్చని వాదించారు. అనర్హతకు సంబంధించి కేవలం మీడియా కథనాలనే ఆధారంగా తీసుకోలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు స్పష్టం చేశారు. ఎన్నికల గెజిట్లు, అధికారిక పత్రాలు, నామినేషన్ల సందర్భంగా సమర్పించిన ఫారం–26 అఫిడవిట్లు వంటి పలు కీలక ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రచారం చేయడం, పార్టీ జెండాలు కప్పుకోవడం, ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి అంశాలకు సంబంధించిన వీడియోలు, మీడియా కథనాలను కూడా న్యాయస్థానం ముందు ఉంచినట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. తమ నియోజకవర్గాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని వాదించారు. ముఖ్యమంత్రిని కలిసిన సమయంలో కప్పుకున్నది కాంగ్రెస్ పార్టీ జెండా కాదని, జాతీయ జెండా అని వివరణ ఇచ్చారు. తాము ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. ఇరువర్గాల వాదనలను సుదీర్ఘంగా విన్న తెలంగాణ హైకోర్టు తీర్పును సెప్టెంబర్ 16కు వాయిదా వేసింది. ఈ తీర్పు తెలంగాణ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉండగా, స్పీకర్ నిర్ణయాలను హైకోర్టు సమర్థిస్తే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య కొనసాగుతున్న రాజకీయ పోరుకు కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 16 తీర్పుపై ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది.

# అమెరికా పర్యటన కొనసాగించండి

మొదటి పేజీ తరువాయి...

నైపుణ్యాలు, శిక్షణ అందుబాటులోకి తీసుకురావడమే అమెరికా పర్యటన ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు.

**నా విదేశీ పర్యటన వికసిత్ భారత్ కు దోహదపడుతుందని భావించా**

దేశ నిర్మాణం, యువత భవిష్యత్తు విషయంలో రాజకీయాలు, ఎన్నికలకు అతీతంగా ఆలోచించాలని కోరారు. తెలంగాణరైజింగ్‌తో పాటు వికసిత్ భారత్ నిర్మాణానికి కూడా ఈ ప్రయత్నం దోహదపడుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేంద్ర నిర్ణయానికి అనుగుణంగా సీఎం రేవంత్ అమెరికా పర్యటనను రద్దు చేసుకుని, ఆగస్టు 23న లండన్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి రావాలని నిర్ణయించారు. అయితే అమెరికా పర్యటనను అధికారులు కొనసాగించాలని, హార్వర్డ్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ వంటి ప్రముఖ విద్యాసంస్థలతో ప్రతిపాదిత అవగాహన ఒప్పందాలు, భాగస్వామ్య ఒప్పందాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ వంటి సంస్థలు హైదరాబాద్‌ను అత్యుత్తమ మానవ వనరుల కేంద్రంగా తీర్చిదిద్దాయని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుంచి ప్రపంచ స్థాయి టెక్ నాయకులు ఎదిగారని పేర్కొన్నారు.

**తెలంగాణ రైజింగ్ ఆగదు**

IIT, ISB, IIIT, NALSAR వంటి ప్రతిష్టాత్మక సంస్థల రాకతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు ఆకర్షితమయ్యాయని పేర్కొన్నారు. లండన్‌లో రేవంత్ రెడ్డి షెడ్యూల్ ప్రకారం ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ బిజినెస్ స్కూల్, యూనివర్సిటీ ఆఫ్ లండన్ తదితర ప్రముఖ విద్యాసంస్థల విద్యావేత్తలతో కీలక సమావేశాలు కొనసాగనున్నాయి. అలాగే యూకేలోని ప్రముఖ క్రీడా సంస్థలు, స్కిల్లింగ్ రంగ నాయకులతో సమావేశమై తెలంగాణతో భాగస్వామ్యాలను ఏర్పాటు చేసేందుకు చర్చలు జరపనున్నారు. ప్రతి సాధారణ భారతీయుడికి హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, MIT, LBS, LSE వంటి ప్రపంచ స్థాయి విద్యాసంస్థల విద్య, సర్టిఫికెట్లు హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండేలా చేయాలన్నదే తన సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చాలా మంది నాయకులు తమ పిల్లలను విదేశాలకు పంపాలని కోరుకుంటే, ప్రపంచంలోని అత్యుత్తమ విద్యను భారతదేశానికి తీసుకురావాలన్నదే తన ఉద్దేశ్యమని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ రైజింగ్ ఆగదన్న సీఎం రేవంత్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధి, దేశ ప్రగతి రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రాయదుర్గంలో ఎకరా రూ.264 కోట్లు

**రూ.175 కోట్ల నుంచి రూ.264 కోట్లకు.. ఊహించని దూకుడు**

రాయదుర్గం పాన్‌మక్తాలోని సర్వే నెం.83/1లో ఉన్న ప్లాట్ నెం.పీ1 కోసం శుక్రవారం ఈ–వేలం నిర్వహించారు. ఎకరాకు రూ.175 కోట్ల కనీస ధరతో ప్రారంభమైన వేలం ప్రక్రియలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు తీవ్రంగా పోటీపడ్డాయి.

బిడ్డింగ్ చివరి దశకు చేరుకునే సరికి ఎకరా ధర ఏకంగా రూ.264 కోట్లకు చేరింది. అంటే కనీస ధరతో పోలిస్తే సుమారు 50.9 శాతం అధిక ధర పలికినట్లయింది. ఇదే ప్రాంతంలో గత మే నెలలో టీజీఐఐసీ నిర్వహించిన మరో భూమి వేలంలో ఎకరాకు రూ.237 కోట్ల ధర పలకగా, అప్పట్లో అది హైదరా బాద్ రియల్ ఎస్టేట్ చరిత్రలో రికార్డుగా నిలిచింది. తాజాగా రాయదుర్గం వేలంతో ఆ రికార్డు కూడా బద్దలైంది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో భూముల విలువ అనూహ్యంగా పెరుగుతుండగా, తాజా వేలం ఆ డిమాండ్ ఎంత భారీగా ఉందో స్పష్టం చేసింది.

**ఐటీ కారిడార్‌లో ఉండటమే ప్రధాన ఆకర్షణ**

ఈ ప్లాట్ హైదరాబాద్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, నాలెడ్జ్ సిటీ గ్రోత్ కారిడార్‌లో ఉండటం ధర భారీగా పలకడానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఐటీసీ కోహినూర్ హోటల్‌కు ఎదురుగా ఉండటంతో పాటు దుర్గం చెరువు, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి కీలక ప్రాంతాలకు అత్యంత సమీపంలో ఈ భూమి ఉంది. మల్టీ–యూజ్ జోన్‌గా గుర్తించబడిన ఈ స్థలంలో భవిష్యత్‌లో భారీ వాణిజ్య, కార్యాలయ, మిశ్రమ వినియోగ ప్రాజెక్టులకు అవకాశాలు ఉండటంతో రియల్ ఎస్టేట్ సంస్థలు ఈ ప్లాట్ కోసం పోటీపడినట్లు తెలుస్తోంది. వేలంలో పాల్గొనేందుకు బిడ్డర్లు ఒక్కొక్కరు రూ.10 కోట్ల డిపాజిట్ చెల్లించాల్సి రావడం కూడా ఈ వేలం ప్రాధాన్యతను తెలియజేస్తోంది.

**కోర్టుల్లో పిటిషన్లు.. అయినా ఆగని వేలం**

ఈ భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ ప్రాంతంలో చారిత్రక రాతి నిర్మాణాలు ఉన్నాయని, దుర్గం చెరువుకు సమీపంలో భూములు ఉండటం వల్ల పర్యావరణ, వారసత్వ పరిరక్షణ అంశాలు తలెత్తుతాయని పిటిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. భూముల యాజమాన్య హక్కులపై కూడా వివాదాలు ఉన్నాయని ఆరోపణలు వినిపించాయి.

అయితే వేలం ప్రక్రియను నిలిపివేయాలన్న అభ్యర్థనలను న్యాయస్థానాలు అంగీకరించలేదు. ఈ ప్లాట్లు రక్షిత వారసత్వ ప్రాంతాలు లేదా బఫర్ జోన్ల పరిధిలోకి రావని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో వేలం ప్రక్రియ కొనసాగి, చివరకు హైదరాబాద్ చరిత్రలోనే అత్యధిక ధరకు ఈ భూమి విక్రయమైంది.

**మరో ప్లాట్‌కు సిద్ధం.. ఆగస్టు 28న వేలం**

రాయదుర్గం ప్రాంతంలో భూములకు ఉన్న భారీ డిమాండ్ నేపథ్యంలో టీజీఐఐసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇదే సర్వే నంబరులో ఉన్న మరో 5.38 ఎకరాల విస్తీర్ణం గల ప్లాట్‌ను ఆగస్టు 28న వేలం వేయనున్నట్లు ప్రకటించింది. తాజా వేలంలో ఎకరాకు రూ.264 కోట్ల రికార్డు ధర పలకడంతో, తదుపరి ప్లాట్‌కు కూడా భారీ పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి రాయదుర్గం భూముల వేలం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు కొత్త ప్రమాణాలను నిర్దేశించింది.

ఐటీ కారిడార్ విస్తరణ, వాణిజ్య కార్యకలాపాల పెరుగుదల, కీలక ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న భూమి కొరత వంటి అంశాలతో రాయదుర్గం భూముల విలువ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఒక ఎకరా భూమి రూ.264 కోట్లకు అమ్ముడవడం ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ చరిత్రలో సరికొత్త అధ్యాయంగా నిలిచింది.

## భూ రీ సర్వేతో సమస్యలకు

# శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

2బీహెచ్‌కే కాలనీలో పెండింగ్ పనులు పూర్తి చేసి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.72 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పాత ట్రాక్టర్ కారణంగా అర్హులు నష్టపోకుండా నిబంధనల్లో సడలింపు కల్పించాలని కోరారు. ధర్మపురిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో పాటు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేయాలని మంత్రి పొంగులేటిని కోరారు. మాల్యాల మండలంలో చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నూకలపల్లి కాలనీలో తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కోసం ప్రభుత్వం రూ.18 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రాథమిక పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీలో రహదారులు, ఆలయం, మసీదు, చర్చ్, రేషన్ దుకాణం తదితర సౌకర్యాలు కల్పించాలని మంత్రిని కోరారు. జిల్లాలోని సుమారు 100 మంది సీనియర్ జర్నలిస్టుల కోసం జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేయాలని, భీంపూర్ నూతన మండలానికి తహసీల్దార్ కార్యాలయం, రాయికల్ మున్సిపాలిటీకి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటిని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో 4,500 ఇళ్లు నిర్మించగా ప్రస్తుతం సుమారు 50 శాతం ఇళ్లలో మాత్రమే ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. మిగిలిన ఇళ్లలో కూడా ప్రజలు నివసించేలా రవాణా, సెల్‌ఫోన్ టవర్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. బ్లాక్‌ల వారీగా ఇళ్లకు నంబర్లు కేటాయించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మొత్తం 10,365 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 2,208 ఇళ్లు నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు 8,079 మంది లబ్ధిదారులకు రూ.227.32 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.

పట్టణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4,710 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబ సభ్యులకు మంత్రులు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేశారు. అనంతరం 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లను సమిష్టిగా ఎదుర్కొందాం

ఎల్‌నినో సాధారణ పరిస్థితి కాదని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవా రం రాజేంద్రనగర్‌లోని TGIRDలో ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు VB-G RAM-G, సమీకృత వ్యవసాయ కుంటల పాత్రపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, సీఎస్ సంజయ్ జాజు, వ్యవసాయం, పశు సంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సెక్రటరీలు, ఉన్నతాధికా రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడు తూ, ఈ విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమావేశం ఏర్పటు చేయడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని, ప్రధాన జలాశయాల్లోకి కూడా ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో అందుబాటులో ఉండే భూగర్భ జలాలపై రోజువారీగా అంచనాలు రూపొందించి, వాటిని జాగ్రత్తగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆటో స్టార్టర్లతో రేయింబవళ్లు మోటార్లు నడిపి భూగర్భ జలాలను వృథా చేయకుండా, పంటకు అవసరమైన మేరకే నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా రాష్ట్రంలోని 44 వేల చెరువులను సంరక్షించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల్లోకి వర్షపు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టి, వాటిలో నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. వాగులు, నదుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు.

ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాలను సవాలుగా కాకుండా అవకాశంగా మలచుకోవాలని మంత్రి అన్నారు. కొత్త సాంకేతికత కోసం ఎదురుచూ డాల్సిన అవసరం లేదని, గతంలో మన తాతలు, తండ్రులు అనుసరించిన నీటి సంరక్షణ పద్ధతులను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, అటవీ, పంచాయతీరాజ్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవచ్చ న్నారు. జిల్లా స్థాయిలో అధికారులు ప్రతిరోజూ సమన్వయ సమావేశాలు నిర్వహించి తమ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు.

మండల స్థాయిలో మండల అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు, ప్రజలకు అధికారులు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారుల మాటను రైతులు, ప్రజలు విశ్వసిస్తారని, అధికారులు ప్రజలతో మానవీయ కోణంలో వ్యవహరించాలని అన్నారు.

రైతులను ఒకే పంటపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటకు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ ధరల్లో హెచ్చుతగ్గులు వచ్చినా రైతుకు నష్టం రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచిం చారు. ఆయిల్‌పామ్‌తో పాటు కోకో, వక్క, మిరి యాలు వంటి అంతర పంటలను ప్రోత్సహిం చడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించవచ్చన్నారు.

తెలంగాణను దేశంలోనే ఆయిల్‌పామ్ సాగులో అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, రైతులకు లాభదాయకమైన వ్యవసాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉద్యాన రంగాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి తెలంగాణను పొరుగు రాష్ట్రాలకు దీటుగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.

రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుగానే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కోవడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం తదితర అంశాలపై నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. గత ఆరు నెలలుగా వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు రైతాంగ సమస్యలపై నిరంతరం చర్చిస్తూ ముందస్తు ప్రణాళికలు రూపొం దిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రకృతి వైపరీత్యాల సమయంలో పశువులు, అటవీ జంతువులకు కూడా నీటి లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో కరువు పరిస్థితుల్లో గ్రామాల వెలుపల పశువుల కోసం నీటి తొట్లు ఏర్పాటు చేసినట్లుగానే, అవసరమైతే అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు కూడా నీటి సదుపాయం కల్పించాలని అన్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడుతూ అన్ని జీవులు సమానంగా జీవించే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

"ఎల్‌నినో కాదు.. ఎల్‌నినో తాత వచ్చినా తెలంగా ణ రైతులను నిలబెట్టగలిగే శక్తి రాష్ట్రానికి ఉండాలి'' అనే లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు కలిసి పనిచేయాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు.

మంత్రి వాకిటి శ్రీహరి కామెంట్స్...

గతంలో కూడా దేశంలో ఎల్ నినో ప్రభావాలు వచ్చాయి.

1951 నుంచి నేటి వరకు 12సార్లు ఎల్ నినోను భారత దేశం ఎదుర్కొంది.

కరువును ఎలా ఎదుర్కోవాలనే అవగాహన రైతులకు ఉంటుంది కానీ ఆ అవగాహనను ఆచరించేలా చేసే బాధ్యత మనది.

పంటల మార్పిడి ద్వారా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావచ్చనే విషయంలో రైతులకు సలహాలు ఇవ్వాలి. ఆస్ట్రేలియా వంటి దేశాలు ముందస్తు కార్యాచరణ ద్వారా ఎల్ నినోను సమర్థవంతంగా అధిగమించింది.

# మహానటి షావుకారు జానకి ఇక లేరు

మొదటి పేజీ తరువాయి...

చిన్నతనం నుంచే నాటకాల్లో విభిన్న పాత్రలు పోషిస్తూ కెరీర్‌ను ప్రారంభించిన జానకి.. దాదాపు ఏడు దశాబ్దాల పాటు చలనచిత్ర రంగంలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఆమె పోషించిన ఎన్నో పాత్రలు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమలో ఆమె లేని లోటు పూడ్చలేనిదని, ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జానకి మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తమిళనాడు సీఎం విజయ్ పేర్కొన్నారు. 70 ఏళ్లకు పైగా సాగిన ఆమె సినీ ప్రస్థానం చిరస్మరణీయమని, పద్మశ్రీ, కళైమామణి, నంది వంటి ఎన్నో పురస్కారాలను అందుకుని చిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. ఆమె మరణం సినీ రంగానికి తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి కూడా షావుకారు జానకికి ఘన నివాళులర్పించారు. 'షావుకారు' చిత్రంతో ప్రారంభమైన ఆమె సుదీర్ఘ సినీ ప్రయాణం తెలుగు, తమిళంతో పాటు పలు భాషల్లో ఏడు దశాబ్దాల పాటు కొనసాగిందని తెలిపారు. వైవిధ్యమైన పాత్రలకు సహజమైన నటనతో ప్రాణం పోసి, తరతరాల ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన గొప్ప నటి జానకి అని కొనియాడారు. నందమూరి బాలకృష్ణకు షావుకారు జానకితో ఉన్న అనుబంధం మరింత ప్రత్యేకమైనది. తన తండ్రి ఎన్టీఆర్ హీరోగా నటించిన 'షావుకారు' చిత్రంతోనే ఆమెకు 'షావుకారు జానకి' అనే పేరు వచ్చిందని గుర్తుచేసుకున్నారు.

ఎన్టీఆర్‌తో కలిసి ఆమె అనేక చిత్రాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారని తెలిపారు. 'పాండురంగ మహాత్మ్యం' నుంచి ఎన్ఏటీ బ్యానర్ లోగోలో కూడా ఆమె ఫొటోను ఉపయోగించామని పేర్కొంటూ, ఆమె మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని భావోద్వేగానికి గురయ్యారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా జానకి మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న అరుదైన నటి జానకి అని కొనియాడారు.

దాదాపు 400 చిత్రాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు పోషించి సినీ అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రముఖ నటుడు కమల్‌హాసన్ తన సంతాప సందేశంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "కొన్ని దశాబ్దాల పాటు మేం ఎన్నో సినిమాల్లో కలిసి నటించాం. నాకు తల్లిగా ఎన్నో చిత్రాల్లో ఆమె కనిపించారు. ఆనాటి హీరోలందరితోనూ నటించిన ఘనత ఆమెది. ఆ మాతృమూర్తి ఇకలేరు.. ఆమె రూపం కనుమరుగైంది. ఆమెకు కన్నీటి వీడ్కోలు" అంటూ జానకితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్, రాధికతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా షావుకారు జానకికి నివాళులర్పించారు. జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొంటూనే అసాధారణ నటనతో సినీ రంగంలో అగ్రస్థానానికి చేరుకున్న జానకి నిజమైన లెజెండ్ అని కొనియాడారు. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె అద్భుత సినీ ప్రస్థానం, వెండితెరపై ఆమె పోషించిన పాత్రలు ఎప్పటికీ ప్రేక్షకుల జ్ఞాపకాల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఒక యుగానికి ముగింపు పలుకుతూ షావుకారు జానకి నిష్క్రమించినా.. ఆమె వెండితెరపై చూపిన నటనా వైభవం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుంది. భారతీయ సినీ పరిశ్రమకు ఆమె అందించిన సేవలు, పోషించిన పాత్రలు, సంపాదించుకున్న అభిమానమే ఆమెకు చిరస్థాయి స్మారకంగా మిగిలిపోనున్నాయి.

## స్టేట్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ తో జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వక భేటీ



జగిత్యాల, (ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజాకలం): స్టేట్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, ఐ ఏ ఎస్ అధికారి లోకేష్ కుమార్ ను శుక్రవారం జగిత్యాల ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్ పాల్గొన్నారు.

## వైభవంగా మహిళల వరలక్ష్మి వ్రతం



గొల్లపల్లి ఆగస్టు 21 ప్రజాకలం ప్రతినిధి శ్రావణమాసం సందర్భంగా మండలంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులతో ఆలయాల్లో సందడి నెలకొంది. శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వరలక్ష్మి వ్రతం శు క్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం హిందూ సంప్రదాయం . ఈ పండగ మహిళకు ఎంతో విశిష్టమైనది . ఈ పూజను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. వరాలు ఇచ్చే అమ్మవారిగా వరలక్ష్మి దేవిని అధికంగా స్త్రీలు కొలుస్తుంటారు. ఈ సందర్భంగా మహిళలు వేకువజామునే నుండే మహిళలు పూజా మందిరాలను, వరలక్ష్మీ అమ్మవారిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, పరమాన్నం,బూరెలు, పులిహోర, శనిగలు,నైవేద్యంగా సమర్పించి కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కలు చెల్లించుకుంటారు. ఈ అమ్మవారిని పూజిస్తే తమ కుటుంబ సభ్యులకు అష్టైశ్వర్యాలు కలిగి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలు, సిరిసంపదలు కలుగుతాయని అమ్మవారినీ పూజించడం వలన లభిస్తాయని మహిళలకు ప్రగాఢ విశ్వాసం .వ్రతం పూర్తి చేసిన అనంతరం మహిళలు ఒకరికొకరు (వాయినం) తాంబూలాలు ఇచ్చిపుచ్చుకుంటారు. మహిళలు చేసుకునే పండుగలలో ఎంతో ఇష్టంగా వరలక్ష్మి వ్రతం చేసుకుంటారు.

## కౌన్సిలర్ సొంత ఖర్చులతో గడ్డి మందు పిచికారి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాకలం):

మెట్‌పల్లి పట్టణంలోని 16వ వార్డులో అపరిశుభ్రత సమస్యను పరిష్కరించేందుకు కౌన్సిలర్ అరిసె వనజ మురళి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.



గత కొన్ని రోజులుగా వార్డులో గడ్డి పెరిగిపోవడంతో పాటు దోమలు వ్యాప్తి చెందుతూ పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో, వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు కౌన్సిలర్ తన సొంత ఖర్చులతో గడ్డి మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అరిసె వనజ మురళి మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్నా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యాడం గోపి, ముఖేష్, అఖిల్, నరేష్, భూమేశ్వర్‌తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలు ఎండపల్లిలో నిర్మించాలని మంత్రికి వినతి



ఎండపల్లి, ఆగస్ట్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండల కేంద్రంలోనే ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని కోరుతూ గ్రామ ప్రజలు, వివిధ కుల సంఘాల నాయకులు, సర్పంచ్ మారం సునీత-జలంధర్ రెడ్డి ఆధ్వర్యం లో శుక్రవారం రోజున ధర్మపురి మంత్రి క్యాంపు కార్యాలయం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మండల కేంద్రం లో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు అన్ని సేవలు ఒకే చోట అందుబాటులోకి వస్తాయని, దూర ప్రాంతాల కు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ కార్యా లయాలను మండల కేంద్రం లోనే నిర్మించాలని మంత్రిని కోరారు. వినతి పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ మండల కేంద్రం లోనే ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజలు, సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి కలిసి ఎండపల్లి మండల కేంద్రం లోని జొన్నలరాసి గుట్ట సమీపంలో ఉన్న సుమారు మూడు ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని పరిశీ లించారు.ప్రభుత్వ కార్యాలయాలనిర్మాణానికి ఈ స్థలం అనుకూలం గా ఉంటుందని వారు సర్పంచ్ తెలిపారు. ప్రధాన రహదారి పక్కనే స్థలం ఉ ండటంతో కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని వినతి పత్రం లో గ్రామ ప్రజలు, సర్పంచ్ తెలిపారు. స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎండపల్లి మండల కేంద్రం లోనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎండపల్లి గ్రామ సర్పంచ్ మారం సునీత-జలందర్ రెడ్డి తెలిపారు.



## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ ను సన్మానించిన టీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘు




మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజాకలం)

ఇటీవల ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్ ను టీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మెట్‌పల్లి పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎశమేని గణేష్‌తో పాటు ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి ఎండి ఉ స్మాన్, కౌన్సిల్ మెంబర్ కాతా వినయ్, మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ యూనియన్ కోశాధికారి మాతంగి శ్రావణ్‌లను టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గం డాక్టర్ రఘు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ మెట్ పల్లి ప్రాంతానికి చెందిన ఎశమేని గణేష్ ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషకరమైన విషయమన్నారు. కార్మికుల సమస్యలపై అవగాహనతో, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. కార్మిక వర్గానికి ఎప్పుడు, ఎలాంటి సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి పోరాటం చేయాలని, కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తానని డాక్టర్ రఘు తెలిపారు. త్వరలోనే కార్మికుల కోసం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన కార్మిక సంఘ ల నాయకులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన బాధ్యతను పదవి గా కాకుండా కార్మికుల హక్కుల కోసం పోరాడే బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు అవసరమైన సందర్భాల్లో కార్మికుల తరఫున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడం, అసంఘటిత రంగ కార్మికులను సంఘటితం చేయడం, వారి హక్కులపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ లింగంపల్లి సంజీవ్, రాజన్న, కోరుట్ల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం ఉధృతం చేయాలి

**- ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభలు విజయవంతం**

**- అధ్యక్షుడిగా ఏశమేని గణేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి ముక్రం ఎన్నిక**

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజాకలం) కార్మిక వ్యతిరేక విధానాలు, చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. కోరుట్ల పట్టణంలోని సీ. ప్రభాకర్ భవన్‌లో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించిన ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభలు జిల్లా ఇన్‌చార్జి టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన ఘనంగా జరిగాయి.



మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు, టీఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ఇన్‌చార్జి టేకుమల్ల సమ్మయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం హాజరయ్యారు.

ఈ సందర్భంగా 33 మంది సభ్యులతో ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సుతారి రాములు, అధ్యక్షుడిగా ఏశమేని గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెన్న మహేష్, ఉ పాధ్యక్షులుగా కొక్కుల శాంత, కే. సరస్వతి, ఏ. పద్మ, ప్రధాన కార్యదర్శిగా ఎండి ముక్రం, సహాయ కార్యదర్శులుగా మాడిశెట్టి కిరణ్, మల్లేశం, ఎండి ఉస్మాన్, కోశాధికారిగా ఎం. సాయి ఈశ్వరిని ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, కోశాధికారి ఎం. సాయి ఈశ్వరి మాట్లాడుతూ తమను నూతన కమిటీలో బాధ్యతల్లోకి ఎన్నుకోవడానికి సహకరించిన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు, టీఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్, జిల్లా ఇన్‌చార్జి టేకుమల్ల సమ్మయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములుకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉపాధి భద్రత కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులు, ప్రజలకు అండగా నిలుస్తోందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక విధానాలను సమీక్షించి, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న నిర్ణయాలపై సంఘటిత పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత కార్మిక చట్టాల స్థానంలో తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను బలహీనపరిచే విధంగా ఉన్నాయని ఆరోపించారు. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తి భద్రత-ఆరోగ్యం-పని పరిస్థితుల కోడ్ ద్వారా కార్మికులకు ఉన్న రక్షణలు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉద్యోగ భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కులు, సమ్మె హక్కు, సామాజిక భద్రత, పని ప్రదేశాల్లో భద్రత వంటి అంశాలపై కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను విస్తరించడం వల్ల శాశ్వత ఉద్యోగాల అవకాశాలు తగ్గిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.కార్మిక వర్గం ఐక్యంగా ఉంటేనే హక్కులను కాపాడుకోగలమని, ప్రతి కార్మికుడిని సంఘటితం చేసి కార్మిక వ్యతిరేక విధానాలపై విస్తృత ఉద్యమాలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూడా ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ మహాసభల్లో ఏఐటీయూసీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరిన జువ్వాడి నర్సింగ్‌రావు**



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 21(ప్రజా కలం): జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్‌రావు ఘన స్వాగతం పలికారు. మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి నర్సింగ్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని నర్సింగ్‌రావు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని 8వ వార్డులో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జువ్వాడి నర్సింగ్‌రావుతో కలిసి మొక్కలు నాటారు.

**జువ్వాడి రత్నాకర్‌రావుకు నివాళులు...**కోరుట్ల పట్టణంలోని వెటర్నరీ కళాశాల సమీపంలో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, దివంగత నేత జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జువ్వాడి నర్సింగ్‌రావు, జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులతో కలిసి జువ్వాడి నర్సింగ్‌రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమావేశంలో జువ్వాడి నర్సింగ్‌రావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల, మెట్‌పల్లి రెండు మున్సిపాలిటీలు ఉన్నందున నియోజకవర్గ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనంగా మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి జువ్వాడి నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ..పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజాకలం) మెట్‌పల్లి మైనారిటీ పాఠశాలతో పాటు మెట్లచిట్టాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే పాఠశాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులతో ఎమ్మెల్యే ముచ్చటించి, వారి విద్యాభ్యాసం, లక్ష్యాలు, భవిష్యత్ ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ ప్రతిభను పెంపొందించుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. “మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలి” అని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలల అవసరాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన వసతులపై వివరాలు తెలుసుకున్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 21 ప్రజాకలం: వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మెటుపల్లి పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉ దయం త్రిశక్తి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం

## డాక్టర్ రఘును కలిసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజాకలం) మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నేత మైనంపల్లి హన్మంతరావు గురువారం మెట్‌పల్లిలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో డాక్టర్ రఘును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు పుష్పగుచ్ఛం అందజేసి మైనంపల్లి హన్మంతరావుకు సాదర స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ రఘు స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో మైనంపల్లి హన్మంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘుతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు.రి కృపతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం, కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ త్రిశక్తి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవి దేవాలయంలో.. సామూహిక కుంకుమ పూజలు





మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్ట 21(ప్రతినిధి): వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి దేవాలయంలో శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మ రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, చిటిమెల్లి శ్రీనివాస్, చింత లవకుమార్, పడిగెల శివ, కట్కం నరేష్, పిపరి చక్రధర్, చీలమంతుల శివ, నరేందుల రవి, రాగల సాయిరాం పాల్గొన్నారు.

ప్రజా కలం
శనివారం, ఆగస్టు 22, 2026

# మక్కా ఒప్పందం ముంచుతుందా...

పాకిస్తాన్ గత వారం సౌదీ అరేబియా, తుర్కియేలతో కలిసి ఒక కొత్త భద్రతా ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందాన్ని 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్' అని పిలుస్తున్నారు. ఒప్పందం, మిడిల్ ఈస్ట్‌లో రూపుదిద్దుకుంటున్న కొత్త భద్రతా వ్యవస్థలో పాకిస్తాన్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే ఆ ప్రాంతంలో దాని వ్యూహాత్మక ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. పాకిస్తాన్, సౌదీ అరేబియాల మధ్య ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కుదిరిన ఏడాదిలోపే ఈ మక్కా ఒప్పందం రూపుదిద్దుకుంది. భవిష్యత్తులో మరికొన్ని దేశాలు కూడా ఈ రక్షణ కూటమిలో చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇది కచ్చితంగా పాకిస్తాన్‌కు కలిసివచ్చే అంశమే. భారత్‌పై సాధించిన పెద్ద దౌత్య విజయంగా దీన్ని చూపించుకోవడానికి పాకిస్తాన్ శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తుంది. అయినప్పటికీ, భారత్‌కు వ్యతిరేకంగా జరిగే ఏ ఉమ్మడి సైనిక చర్యలోనైనా పాల్గొనే ఉద్దేశం తుర్కియే, సౌదీ అరేబియాలకు ఉందని నేను అనుకోను. ఈ ఒప్పందంలో చేరడానికి ఆ రెండు దేశాలకు సొంత కారణాలు, వేర్వేరు ప్రయోజనాలు ఉన్నాయి" అని శ్యామ్ సరన్ అంటున్నారు."తుర్కియేతో పాకిస్తాన్ సంబంధాల కంటే, చైనాతో దాని సైనిక కూటమే భారత్‌కు అత్యంత ప్రమాదకరమైనదని నా ఉద్దేశం. దీనితో పాటు మనం ఆందోళన చెందాల్సిన మరో విషయం ఏంటంటే... అమెరికా మళ్లీ పాకిస్తాన్‌తో సన్నిహిత సైనిక సంబంధాలను ప్రారంభించడం. అమెరికా, చైనా రెండింటి మద్దతు మళ్లీ పాకిస్తాన్‌కు లభించడం అనేది మక్కా ఒప్పందం కంటే భారత్‌కు అత్యంత ఆందోళన కలిగించే అంశం" అని శ్యామ్ సరన్ విశ్లేషించారు. మక్కా ఒప్పందం వల్ల మధ్య ప్రాచ్యంలో ముస్లిం మెజారిటీ దేశమైన పాకిస్తాన్ ప్రభావం పెరుగుతుందని ఆగస్టు 12న ఫారిన్ పాలసీ అనే మ్యాగజీన్‌లో ప్రచురితమైన ఒక వ్యాసంలో థింక్ ట్యాంక్ 'అట్లాంటిక్ కౌన్సిల్' సౌత్ ఏషియా సీనియర్ ఫెలో మైకేల్ కుగెల్‌మన్ రాశారు."తమ దేశాన్ని ఒక బాధ్యతారాహిత్యమైన లేదా అస్థిరమైన భాగస్వామిగా కాకుండా, ప్రపంచస్థాయి శక్తిగా చూపించుకోవాలని పాకిస్తాన్ నాయకులు కోరుకుంటున్నారు. కాబట్టి ఇది వారికి చాలా ముఖ్యం. పైగా పాకిస్తాన్ వ్యూహాత్మక ప్రయోజనాలకు మిడిల్ ఈస్ట్ అత్యంత కీలకమైనది. అక్కడ దానికి ప్రధాన మిత్రదేశాలు ఉన్నాయి. పాకిస్తాన్ దిగుమతి చేసుకునే అధిక శాతం ఇంధనం అక్కడి నుంచే వస్తుంది. అలాగే లక్షల మంది పాకిస్తానీలు అక్కడ ఉపాధి పొందుతున్నారు" అని ఆ వ్యాసంలో కుగెల్‌మన్ పేర్కొన్నారు. అయితే, భారత్ పరంగా చూస్తే, ఈ ఒప్పందం వల్ల పాకిస్తాన్‌కు పెద్దగా ఒరిగేదేమీ ఉండదని ఆయన స్పష్టం చేశారు."సౌదీ అరేబియా, తుర్కియేలతో పాక్ కుదుర్చుకున్న ఈ ఒప్పందం పాకిస్తాన్‌కు తన సరిహద్దు భద్రతా విషయంలో ఉపయోగపడకపోవచ్చు. పాకిస్తాన్ భారత్‌తో గతంలోనూ, అలాగే నిరుడు జరిగిన ఘర్షణలతో సహా అనేక యుద్ధాలు చేసింది. ఇది కాకుండా, ఇప్పుడు అఫ్గానిస్తాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో కూడా తరచుగా సరిహద్దు ఘర్షణలు జరుగుతున్నాయి. కానీ అసలు నిజం ఏమిటంటే, పాకిస్తాన్ మిత్రదేశాలు దాని కోసం నేరుగా యుద్ధంలోకి దిగే అవకాశం లేదు'' అని కుగెల్‌మన్ రాశారు.'ఒకవేళ పాకిస్తాన్‌పై భారత్ దాడి చేసినా.. భారత్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా ఆయుధాలు చేపడుతుందని అనుకోవడం అసంభవం. ఎందుకంటే, భారత్ కూడా సౌదీకి అత్యంత సన్నిహిత భాగస్వామి. తాలిబాన్ విషయంలోనూ దీని సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి. గత అక్టోబరులో అఫ్గానిస్తాన్ – పాకిస్తాన్ సరిహద్దుల్లో ఘర్షణలు చెలరేగాయి. సౌదీ అరేబియాతో ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కుదిరిన కొద్దికాలానికే ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయినప్పటికీ, సౌదీ అరేబియా ఆ ఒప్పందాన్ని అమలు చేస్తామని లేదా ఆ ఒప్పందం ప్రకారం ఈ ఘర్షణల్లో జోక్యం చేసుకుంటామని ఎప్పుడూ అనలేదు" అని మైకేల్ కుగెల్‌మన్ వివరించారు. ఇస్లాం పరంగా అత్యంత ప్రాముఖ్యత ఉన్న నగరంలో మూడు ప్రధాన ముస్లిం దేశాలు ఈ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దాంతో ఈ కూటమి భవిష్యత్తులో ఇతర ముస్లిం దేశాలను కూడా తనతో కలుపుకుని ముందుకు వెళ్తుందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ కూటమి 'ముస్లిం నేటో' రూపాన్ని సంతరించుకుంటుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఈజిప్ట్, ఖతర్, అజర్‌బైజాన్, జోర్డాన్, సిరియా దేశాలు భవిష్యత్తులో ఈ కూటమి విస్తరణలో చేరే అవకాశమున్న సహజమైన భాగస్వాములని 'మిడిల్ ఈస్ట్ కౌన్సిల్ ఆన్ గ్లోబల్ అఫైర్స్' సీనియర్ నాన్-రెసిడెంట్ ఫెలో అలీ బాకిర్ అన్నారు. నేటోలో రెండో అతిపెద్ద సైనిక శక్తి ఉన్న దేశం తుర్కియే. ప్రపంచంలోనే ఏకైక ముస్లిం అణుశక్తి దేశం పాకిస్తాన్. ఇక సౌదీ అరేబియా అనేది అపారమైన చమురు, ఆర్థిక బలం, పాశ్చాత్య ఆయుధాలు ఉన్న దేశం. ఈ మూడు శక్తులు ఒకే వేదికపైకి రావడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకవేళ ఏదైనా దాడి జరిగినప్పుడు ఈ కొత్త కూటమి ఎలాంటి ఉమ్మడి చర్యలు తీసుకుంటుందనే దానిపై ఇప్పటికీ ఒక స్పష్టత లేదని 'అట్లాంటిక్ కౌన్సిల్' నాన్-రెసిడెంట్ సీనియర్ ఫెలో డానీ సిట్రినోవిచ్ అన్నారు.'ఈ సైనిక కూటమిలోని దేశాలకు ఒక ఉమ్మడి శత్రువు లేనప్పుడు రక్షణ రంగంలోపరస్పర సహకారం మాత్రమే సాధ్యమవుతుందని, ఉమ్మడి రక్షణ కూటమి సాధ్యం కాదని అన్నారు."సాధారణంగా ఉమ్మడి రక్షణ అనేది అందరికీ ఉన్న ఒకే ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఉంటుంది. ఉమ్మడి శత్రువు లేనప్పుడు రక్షణ రంగంలో పరస్పర సహకారం మాత్రమే పెరుగుతుంది. పాకిస్తాన్, తుర్కియే, సౌదీ అరేబియా దేశాలకు వేర్వేరు శత్రువులు ఉన్నారు. అందువల్ల ఈ ఒప్పందం తర్వాత ఆయుధాల తయారీ, వనరుల వినియోగంలో సహకారం పెరగవచ్చు. కానీ ఇది 'ముస్లిం నేటో'గా మాత్రం మారదు. సౌదీ-తుర్కియే-పాకిస్తాన్ రక్షణ ఒప్పందం కేవలం ప్రచారానికే పరిమితం. ఆచరణలో అంతగా ఉపయోగపడదు. పరస్పర రక్షణ ఒప్పందానికి 'ఉమ్మడి శత్రువు' ఉండటమే ప్రాథమిక సూత్రం. కానీ ఇక్కడ అలాంటి శత్రువే లేరు" అని హక్కానీ స్పష్టం చేశారు. తుర్కియే సైనిక పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా ఆధునిక డ్రోన్లను తయారు చేసే సామర్థ్యం దానికి ఉంది. కానీ, తన పొరుగున ఉన్న ఇజ్రాయెల్ సైనిక చర్యలపై అది ఆందోళన చెందుతోంది. ఈ మూడు దేశాల ఉమ్మడి భద్రతా ఒప్పందం ఉన్నంత మాత్రాన.. పాకిస్తాన్ వెళ్లి ఇరాన్ లేదా హూతీలపై యుద్ధం చేస్తుందని కానీ, లేదా భవిష్యత్తులో భారత్– పాకిస్తాన్ యుద్ధం వస్తే తుర్కియే నేరుగా రంగంలోకి దిగుతుందని కానీ అనుకోకూడదు" అని ఆ కథనంలో స్టాన్లీ జోనీ రాశారు.

# శిలాఫలకంపై వివాదం..

## కోరుట్ల బదులు మెటపల్లి నియోజకవర్గం!




జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 21(ప్రజా కలం)

శిలాఫలకంపై నియోజకవర్గం పేరు మార్పు వివాదానికి దారితీసింది. కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన శిలాఫలకంపై "మెట్‌పల్లి నియోజకవర్గం" అని పేర్కొనడంతో కోరుట్ల నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పేరుతో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై నియోజకవర్గం పేరును తప్పుగా పేర్కొనడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2.25 కోట్ల నిధులతో నిర్మించనున్న మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి శుక్రవారం నాడు రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు నాయకుల సమక్షంలో అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. అయితే శిలాఫలకాన్ని ఏర్పాటు చేసే ముందు పరిశీలించాల్సిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈ విషయాన్ని ఎలా గుర్తించలేకపోయారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గం పేరునే తప్పుగా నమోదు చేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానిక విద్యావంతులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే తప్పును సరిచేసి సరైన పేరుతో శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# మడికొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

హనుమకొండ ఆగస్టు 21 ప్రజా కలం ప్రతినిధి



సెంట్రల్ జోన్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత,ఐపిఎస్ శుక్రవారం సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ పుల్యాల కిషన్ పూల మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు,స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించడంత పాటు,స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు,స్టేషన్ పరిధిలో తరుచు అధిక సంఖ్యలో జరిగే నేరాలు,స్టేషన్ పరిధిలోని గ్రామాలు,ప్రస్తుత గ్రామాల్లో స్థితిగతులు,స్టేషన్ నిర్వహణ,పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వేణు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు,సిబ్బంది ఉద్దేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదుదారునికి రశీదు అందజేయాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను పోలీస్ స్టేషన్ ఎక్కువ సేపు వేసి వుండే పరిస్థితి రాకుండా స్టేషన్ అధికారులు,సిబ్బంది చూడాలని ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# 7వ డివిజన్‌లో ఆగస్టు 25న ఉచిత వైద్య శిబిరం




హనుమకొండ ఆగస్టు 21 ప్రజా కలం ప్రతినిధి

7వ డివిజన్ పరిధిలోని విద్యానికేతన్ హైస్కూల్‌లో ఆగస్టు 25న నిర్వహించనున్న ఉచిత మహిళా వైద్య శిబిరంకు సంబంధించిన కరపత్రాన్ని కాంగ్రెస్ యూత్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ నాయకులతో కలసి ఆవిష్కరించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు,అవసరమైన వైద్య పరీక్షలు,ఆరోగ్య సలహాలు అందించేందుకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తోట పవన్ తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మంద రాకేష్ పటేల్, స్వరూప, ఫైయాజ్, వై. శ్రీనివాస్, జి. సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజ్వారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తాం: సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి

ప్రజా కలం ఆగస్టు 21 గద్వాల ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం లో అర్హులైన లబ్ధిదారులకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



అర్హత కలిగిన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి పల్లి సర్పంచ్ బి. వెంకటేష్, ఉప సర్పంచ్ చాపల కర్రెన్న, పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, జీపీఓ రంగన్న, మాజీ ఎంపిటిసి కాకి నవరన్న,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,నాయకులు బైని నాగరాజు, బి.గోవిందు, కార్యకర్తలు వడ్డే గోపాల్,నాగేంద్ర, పెద్దింటి రాజు కుమార్, శీను, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు స్ప్రింక్లరు పైపుల పంపిణీ



## సాగుకు సమర్థవంతమైన స్పింక్లర్ పద్ధతి

నాగర్‌కర్నూల్ ఆగస్టు 21 ప్రజా కలం (ప్రతినిధి): రైతులకు సాగునీటి వినియోగంలో నీటి పొదుపుతో పాటు సమర్థవంతమైన సాగుకు అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం వ్యవసాయ పరికరాలను అందజేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ బిజినపల్లి మండల కేంద్రంల్లో పీఏసీఎస్‌లో రైతులకు స్ప్రింక్లర్ పైపులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి, స్ప్రింక్లర్ పరికరాల వినియోగం ద్వారా తక్కువ నీటితో పంటలకు అవసరమైన తేమను సమర్థవంతంగా అందించవచ్చని తెలిపారు. రైతు వేదికలు కూడా ఎంతో ఉపయోగకరమైనది అని అన్నారు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు, సాగు సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వెల్లుల్లలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మెట్ పల్లి కోరుట్ల ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజాకలం): వెల్లుల్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను శుక్రవారం సర్పంచ్ గూడూరు తిరుపతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. కొత్తగా అందుతున్న స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో బాగున్నాయని, వాటిని అందుకోవడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీఓ నాగరాణి, జూనియర్ అసిస్టెంట్ సలీం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గౌడ సంఘం భూమిలో ఈత మొక్కలను నాటిన ఉపాధి కూలీలు

## సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్, గౌడ సంఘం అధ్యక్షులు సత్యం గౌడ్ ఆధ్వర్యంలో



ఎండపల్లి, ఆగస్టు 21 : ( ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని గుల్లకోట గ్రామ నర్సరీ లో 2000 ఈత మొక్కలు పెంచి గౌడ సంఘం భూమిలో శుక్రవారం రోజున ఉపాధి హామీ కూలీలతో నాటడం జరిగింది. సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఈత చెట్లు ద్వారా గౌడ కులస్థులకు మరింత ఆదా యం చేకూరుతుందని, ఈ ఈత కల్లులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని కిడ్ని రాళ్ళ సమస్య ఉన్న వాళ్లు ఈ కల్లు ఎక్కువగా సేవిస్తారని, గుల్లకోట లో ఈ మొక్కలు మొట్ట మొదటి సారిగా నాటడం జరిగిందని గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజు, గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్, గౌడ కులస్థులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఎండపల్లి మండల క్రిస్టియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



ఎండపల్లి, ఆగస్టు 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండల క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా శుక్రవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా క్యాతం యోనా, అధ్యక్షులుగా సీగిరి సాగర్, ఉపాధ్యక్షులు ఎస్ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ఈ కిరణ్, సంయుక్త కార్యదర్శి ఎల్ శ్రావణ్, కోశాధికారి కె రాజేందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జే అబ్రహం, జి ప్రభాకర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రదర్ బడుగు లాజరస్, ధర్మపురి నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ ఎలగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరి ఆధ్వర్యం లో మండల క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా క్రిస్టియన్ సభ్యులు ఎన్నుకున్నట్లు మండల క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు సీగిరి సాగర్ తెలిపారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కును అందజేత

గొల్లపల్లి ఆగస్టు 21 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలంలోని లోత్తునూర్ గ్రామానికి చెందిన లక్కం బాగ్యమ్మ గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ప్రమాద బీమా చెక్కును అందజేశారు. మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకులో లక్కం భాగ్యమ్మ సేవింగ్స్ ఖాతాను కలిగి ఉండి ఆమె ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ప్రమాద బీమా చేశారు. గతంలో ఆమె రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దీంతో భీమా పథకం కింద మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును శుక్రవారం బ్యాంకు అధికారులు ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ బి. ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు బీమా సదుపాయాన్ని పొందాలని తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న బీమా పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రాకేష్‌తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన ప్రభుత్వ కార్యాలయ భవనాలతో
# ప్రజలకు మెరుగైన సేవలు

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజాకలం)

జిల్లాలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ధరూర్ క్యాంప్‌లో నూతనంగా మంజూరైన పలు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల మరియు ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సి.సి.ఎల్. ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎం .డి. హౌసింగ్ గౌతం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. జగిత్యాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో , మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు, భీమారం తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో,ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు, మాల్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.40 కోట్ల అంచనా వ్యయంతో, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.40 కోట్ల నిధులు మొత్తంగా ఆరు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ.11.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయ భవనాలను నిర్మించడం ద్వారా ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, సౌకర్యవంతంగా అందించేందుకు వీలవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అధికారులు మరియు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అనువైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నూతన భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర శాఖల సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. కార్యాలయాల నిర్మాణంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాలో పరిపాలనా సౌకర్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో శాసన మండలి సభ్యులు ఎల్.రమణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, అదనపు కలెక్టర్ లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జగిత్యాల జిల్లా గ్రంథాలయం చైర్మన్ సంఘనభట్ల దినేష్, జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, నరసింహ రావు, జీవాకర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగజ్యోతి, మెట్ పెల్లి మున్సిపల్ చైర్మన్, కోరుట్ల మున్సిపల్ చైర్మన్, రాయికల్ మున్సిపల్ చైర్మన్, ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు రూపారెడ్డి
# హత్యపై నిరసనల హోరు



### - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

పెద్దపల్లిఆగస్టు 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

నల్లగొండలో ఉపాధ్యాయురాలు రూపారెడ్డి హత్యకు నిరసనగా పెద్దపల్లి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు జిల్లాలోని పాఠశాలలను మూసివేసి ఉపాధ్యాయులు,విద్యాసంస్థల చైర్మన్లు నిరసన తెలిపారు.అనంతరం నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ఒకప్పుడు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకునే విద్యార్థులు,నేడు విపరీతమైన స్వేచ్ఛ పేరుతో తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వేచ్ఛ అనేది ప్రతి ఒక్కరికీ అవసరమే అయినప్పటికీ,బాధ్యతతో కూడిన స్వేచ్ఛ ఉండాలని అభిప్రాయపడ్డారు.పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు,ఏం చేస్తున్నారనే అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం కన్నేసి ఉంచాలని సూచించారు.నేడు 14 నుండి 18 ఏళ్ల వయసున్న పిల్లలు డ్రగ్స్,గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిసవుతున్నారని, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కలిసి వారిని మంచి మార్గంలో నడిపించాలని కోరారు.పాఠశాలల్లో చిన్నపాటి మందలింపులకే వేరే భావన ఏర్పడి ఉపాధ్యాయుల పట్ల గౌరవం తగ్గిపోతోందని, మైనర్లే ఈ హత్యకు పాల్పడటం సమాజంలో వస్తున్న మార్పునకు నిదర్శనమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పనిచేస్తున్నందున వారికి తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఆసుపత్రులు మరియు వైద్యులపై దాడి జరిగితే చట్టపరమైన రక్షణ ఉన్నట్లుగానే,ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పెద్దపల్లి డీపీఆర్వోగా తిరుమల బాధ్యతలు స్వీకరణ



పెద్దపల్లి,ఆగస్టు21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా జిల్లా పౌర సంబంధాల అధికారిణిగా బి.తిరుమలను ప్రత్యేక కమిషనర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి శ్రీ హర్ష ని మర్యాద పూర్వకంగా కలసి బి.తిరుమల శుక్రవారం పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశమై శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, మీడియా సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# నిషేధిత భూముల లీలలు బట్టబయలు చేయాలి

### - బీజేపీ జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్ కుమార్

పెద్దపల్లి,ఆగస్టు 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో కలకలం రేపుతున్న 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని తీవ్రంగా డిమాండ్ చేశారు.జిల్లాలో 22ఏ నిషేధిత భూముల పూర్తి జాబితాను గ్రామం,మండలం,సర్వే నంబర్ల వారీగా బహిర్గతం చేయాలని,గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు జరిగిన చేర్పులు మరియు తొలగింపులపై సమగ్ర ఆడిట్‌తో పాటు డిజిటల్ భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని,రెవెన్యూ మంత్రి కుటుంబానికి చెందిన కంపెనీకి ఫీనిక్స్ రియల్ ఎస్టేట్



కంపెనీ నుంచి వేల కోట్ల విలువైన ఆస్తులు బదిలీ అయ్యాయనే ఆరోపణలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.తప్పుగా 22ఏ జాబితాలో చేర్చిన భూములను గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులు మరియు మధ్యవర్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజాం మహంత కృష్ణ, రామగిరి అఖిల్ కుమార్,ఉషణ అన్వేష్,మంథని కృష్ణ,రెండ్ల వేణు,కుమార్,సంపత్, మహేష్,శ్రావణ్,వినోద్,విశాల్ తదితరుల పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### – ఏలేటి మహిపాల్ రెడ్డి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాకలం): కోరుట్ల మండలం జోగన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తూ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, కళ్యాణమస్తు, షాదీ ముబారక్ వంటి పథకాలతో వివిధ వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని



అన్నారు. రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హతను గుర్తించే ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడుతుందని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ “ప్రజా ప్రభుత్వం -- సంక్షేమమే లక్ష్యం” అనే విధానంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎల్పుల అంబేద్కర్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కు సహదేవ్, కాంగ్రెస్ నాయకులు బద్దం నారాయణ, బద్దం గౌతంరెడ్డి, ఏలేటి గోపాల్ రెడ్డి, ఇంద్రాల అశోక్, మురళీధర్ రెడ్డి, బూర్గుల శ్రీహరి, పోతవేని శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఐక్యతకు ప్రతీక టీఎన్జీఓస్ జెండా

### - జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్

### - ఘనంగా జెండా,కండువా,ఉద్యోగ గొంతుక మాసపత్రిక ఆవిష్కరణ




పెద్దపల్లి,ఆగస్టు 21:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

టీఎన్జీఓస్ జెండా ఉద్యోగుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని,సంఘ కండువాలోని రంగుల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని చాటుతున్నామని టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ పేర్కొన్నారు. టీఎన్జీఓస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ముజీబ్ పిలుపువేరకు జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో టీఎన్జీఓస్ జెండా,సంఘ కండువా,ఉద్యోగ గొంతుక మాసపత్రికలను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ సంఘ కండువాలోని రంగుల ప్రాముఖ్యతను వివరిస్తూ,ఎరుపు రంగు ఉద్యమానికి,నీలి రంగు సమ సమాజ స్థాపనకు,తెలుపు రంగు సమయస్ఫూర్తికి మరియు శాంతికి సూచనలని పేర్కొన్నారు.ఉద్యోగ గొంతుక మాసపత్రిక ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని,ఉద్యోగుల హక్కుల సాధన కోసం సంఘం మరింత బలోపేతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించడం నేటి అవసరమని అన్నారు.ప్రతి ఉద్యోగి టీఎన్జీఓస్ జెండా కింద సంఘటితమై ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో నిర్వహించనున్న మూడు ప్రధాన కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఆగస్ట్ 27న జిల్లా కేంద్రంలో జరిగే మహా ధర్నా,సెప్టెంబర్ 1న జరిగే పెన్షన్ విద్రోహ దినం నిరసన,సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్–మహా ధర్నా కార్యక్రమాల్లో ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్లు,కార్మికులు పాల్గొని ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకురావాలని,ఉద్యమాన్ని విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత,కోశాధికారి కొమురయ్య,వైస్ ప్రెసిడెంట్లు ఆడెపు శ్రీనివాస్,మహేందర్ రెడ్డి,శ్రీనివాస్,జిల్లా సంఘ బాధ్యులు ప్రవీణ్,సౌమ్య,స్వప్న, పట్టణ అధ్యక్షులు అడ్ల పురుషోత్తం రెడ్డి,మంథని యూనిట్ అధ్యక్షులు నూకల శంకర్, రామగుండం యూనిట్ అధ్యక్షులు జగన్,కార్యదర్శి సరిత,సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు నాయిని భాగ్యమ్మ,కార్యదర్శి రాజీ రెడ్డి,టీఎన్జీఓ నాయకులు సందీప్ రావు,రాజ ప్రసాద్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ నూతన కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు




హనుమకొండ ఆగస్టు 21 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టిజిఎస్పీ ) 4వ బెటాలియన్ (మామునూరు,వరంగల్) నూతన కమాండెంట్‌గా ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బెటాలియన్ ప్రస్తుత కమాండెంట్ శివ ప్రసాద్ రెడ్డి నుండి ఆయన బాధ్యతల స్వీకరణ పత్రాలపై సంతకం చేశారు.ఈ సందర్భంగా బెటాలియన్ ఉన్నతాధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.గతంలో గ్రేహౌండ్స్ విభాగంలో సుదీర్ఘ కాలం పనిచేసి, అత్యుత్తమ సేవలందించారు.ఈ సందర్భంగా నూతన కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ...రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో 4వ బెటాలియన్ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలుస్తుందని,సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంచుతామని స్పష్టం చేశారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధత అత్యంత కీలకమని, విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదని సిబ్బందిని ఆదేశించారు. బెటాలియన్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి, జవాన్ల సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని,వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్స్ కె.బాలయ్య,ఈ.వీరన్న, జె.రాజేందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ విజయ్, కార్తీక్, రాజిరెడ్డి,పురుషోత్తం రెడ్డి,వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, రాంప్రసాద్,ఆర్ఎస్ఐలు, మినిస్ట్రీయల్,యునిట్ మెడికల్ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 4వ బెటాలియన్ కమాండెంట్‌కు సిఎస్ఆర్ ఫండ్ చెక్కును అందజేసిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

హనుమకొండ ఆగస్టు 21 ప్రజా కలం ప్రతినిధి

2026సామాజిక బాధ్యతలో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ బెటాలియన్ సిబ్బంది సంక్షేమం, వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణ కొరకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఉన్నతాధికారులు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల క్రింద 4లక్షల చెక్కును 4వ బెటాలియన్ కమాండెంట్‌కు, 5వ బెటాలియన్ ఇంచార్జి కమాండెంట్ సీతారాంకు అధికారికంగా అందజేశారు.ఈ రోజు బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజినల్ మేనేజర్(వరంగల్ ) రిషికేష్ రంజన్ కుమార్,కె.ఆంజనేయులు,బ్రాంచ్ మేనేజర్ (మామునూర్),మల్లికార్జున్ , సీనియర్ మేనేజర్,సునీల్ కుమార్ దాస్,PA to SRMమహమ్మద్ ఖాసీం,మెసెంజర్



(మామునూర్) బ్యాంకు అధికారులు కలిసి ఈ చెక్కును 4వ బెటాలియన్ కమాండెంట్,5వ బెటాలియన్ ఇంచార్జి కమాండెంట్ సీతారాంకి బహూకరించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి, బెటాలియన్ పరిధిలోని మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే పోలీస్ విభాగానికి మద్దతుగా నిలిచిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ జె.రాజేందర్ ఆర్ఐలు విజయ్, కార్తీక్,వెంకటేశ్వర్లు,సాయి బాబు మరియు ఆర్ఎస్ఐలు సురేందర్,శ్రీకాంత్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మేకల సోంపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ప్రజా కలం అక్టోబర్ 21 గద్వాల ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మేకల సోంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జయరాముడు, నాయకులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శివ, వార్డు నెంబర్, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోంద్రేట్ ప్రకృతి వనంలో 1,000 మొక్కల పెంపకం...



తానూర్,ఆగస్టు 21(ప్రజా కలం): మండలంలోని బోంద్రేట్ గ్రామంలో ఉన్న ప్రకృతి వనంలో 1,000 మొక్కలు నాటినట్లు గ్రామ సర్పంచ్ రవీందర్ పటేల్ సిందే తెలిపారు,గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు, పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు,?ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించాలని గ్రామస్థులను ప్రజాప్రతినిధులు కోరారు,
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తె శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డితో పాటు వార్డు సభ్యురాలు అశ్విని యోగేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# తానూర్ మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



?తానూర్, ఆగస్టు 21(ప్రజా కలం): తానూర్ మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ ప్రతినిధులు సమావేశమై నూతన అధ్యక్షుడిగా జాదవ్ గోపినాథ్, గౌరవ అధ్యక్షుడిగా నానా రవికాంత్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా మొహమ్మద్ షఫీ, ఉపాధ్యక్షులుగా తిరుపతి రెడ్డి, కరుణ పవార్, కోశాధికారిగా భరత్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్గా జాదవ్ జీవన్లను ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీధర్, ఎంపీఓ ప్రత్యేకంగా అభినందించారు.

# అర్హత కలిగిన బీసీ మహిళల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి

## – బి.సి. మహిళలకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకం

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 21:



బి. సి .మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక సాధికారతను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విష్ణు నందన్ తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన బీసీ మహిళలకు కుట్టు మిషన్లు అందించి, ఇంటి వద్దనే కుట్టుపని చేసుకుంటూ స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన పేర్కొన్నారు. పథకానికి అర్హత కలిగిన బీసీ మహిళల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 13 వరకు కొనసాగుతుందని, అర్హులైన బీసీ మహిళలు నిర్దేశిత గడువులోగా తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు సమయంలో అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి, నిర్దేశిత గడువులోగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన బీసీ మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందడంతో పాటు కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని విష్ణు నందన్ కోరారు. పథకానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# ఈనెల 27న ఉచిత కంటి చికిత్స శిబిరం

## - ఆప్తాలమిక్ అధికారి డాక్టర్ కొట్ర బాలాజీ

నాగర్‌కర్నూల్ ఆగస్టు 21 (ప్రజా కలం): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27 గురువారం నాడు 50 సంవత్సరాలు దాటిన వారికి ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన పాత కలెక్టరేట్ భవనం గది నంబర్ 102 నందు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో 50 ఏళ్లు పైబడిన వారికి ప్రత్యేక కంటి పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు పరీక్షల్లో కంటికి క్యాటరాక్ట్ (కంటి పొర) ఉన్నట్లు గుర్తించి, ఆపరేషన్ అవసరమైన వారికి మహబూబ్‌నగర్ ఏనుగొండలోని లయన్ రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలిస్తామని చెప్పారు. శిబిరానికి వచ్చే వారు ముందుగా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుని, సంబంధిత రిపోర్టులను వెంట తీసుకురావాలని సూచించారు. అలాగే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీతో పాటు కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్ తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని కోరారు. ఆపరేషన్ పూర్తయిన రోగులను 29 శనివారం ఉదయం 9 గంటలకు పాత కలెక్టరేట్ కార్యాలయం వద్దకు తీసుకువచ్చి విడిచి పెట్టనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న 50 ఏళ్లు పైబడిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9440876556,7386940480 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు

# నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణ పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 21:
నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. ఇంజనీరింగ్ ,రెవెన్యూ అధికారులను ఆదేశించారు శుక్రవారం ఇదే విషయమై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. వి.సి సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడి పరిష్కరించాలని చెప్పారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల



ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## - మహబూబ్‌నగర్ నగరానికి అదనంగా 18 మిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం
## - త్వరలో రూ.600 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు 21:
నగర ప్రజల ప్రస్తుత, భవిష్యత్తు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని మహబూబ్‌నగర్‌లో శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం రూ.220 కోట్లతో అదనంగా 18 మిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం నగరంలో 20 మిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, పెరుగుతున్న అవసరాలకు అది సరిపోవడం లేదన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, పంపింగ్ సామర్థ్యం తగ్గడం, నీటి సరఫరాలో అంతరాయాలు వంటి కారణాలతో నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడుతోందని చెప్పారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అదనంగా 18 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు, ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లను నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వ భూముల్లో ట్యాంకుల నిర్మాణం చేపట్టాల్సి ఉండటంతో అక్కడక్కడా ఎదురవుతున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే 8 ాూ=లకు శంకుస్థాపన చేయగా, నేడు మౌలాలిగుట్ట(500 కిలో లీటర్ల సామర్థ్యం, 328.72 లక్షలు) మెట్టుగడ్డ(1200 కిలో లీటర్ల సామర్థ్యం, 261.02 లక్షలు) టీచర్స్ కాలనీ (2000 కిలో లీటర్ల సామర్థ్యం, 391.46 లక్షలు) ప్రాంతాల్లో మరో మూడు ాూ=లకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. మిగిలిన ట్యాంకుల నిర్మాణ పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. అన్ని ట్యాంకుల నిర్మాణం పూర్తయిన తర్వాత నగరంలో నీటి నిల్వ సామర్థ్యానికి సంబంధించిన సమస్య ఉండదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంపింగ్‌లో ఒకరోజు ఆలస్యం జరిగినా ముందుగానే నీటిని నిల్వ చేసుకుని ప్రజలకు సరఫరా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మారిన నేపథ్యంలో నగర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా రూ.600 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించుకున్నామని, రాబోయే వారం, పది రోజుల్లో ఒక్కో కాలనీ, ఒక్కో డివిజన్‌లో దశలవారీగా పనులకు శంకుస్థాపనలు ప్రారంభిస్తామని చెప్పారు. రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. డ్రైనేజీ పనుల సమయంలో రోడ్ల తవ్వకాలు, కొన్ని మార్గాలను తాత్కాలికంగా మూసివేయడం వంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, నగర ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. మహబూబ్‌నగర్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూ.600 కోట్ల నిధులను తీసుకువచ్చామని తెలిపారు. ఈ నిధుల మంజూరులో ముఖ్యమంత్రి లిశ్రీ రేవంత్‌రెడ్డి లి పూర్తి సహకారం అందించారని పేర్కొన్నారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు మహబూబ్‌నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు పెద్ద గొల్ల నర్సింహులు, తాహెర్, వాణిశ్రీ ప్రశాంత్, రమేష్ రెడ్డి , విట్టల్ రెడ్డి, ఫక్రు, షబ్బీర్ అహ్మద్, సల్మాన్, తిరుమల వెంకటేష్, మేగ్యా నాయక్,అవేజ్, నాయకులు మైత్రి యాదయ్య, రమేష్ యాదవ్, వాల్డాస్ ప్రతాప్ గౌడ్ వర్థ రవి, అశ్వాక్, శివ, తదితరులు పాల్గొన్నారు

# అగ్రహారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ

పాలేరు ఆగష్టు 21(ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండలం పరిధిలోని శుక్రవారం అగ్రహారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## - ప్రజలకు సర్పంచ్ నార్య నాయక్ పిలుపు

ప్రజా కలం ఆగస్టు 21 గద్వాల ప్రతినిధి:
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని పెద్ద తాండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ యం. నార్య నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యం. నార్య నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ ప్రజలకు అందజేస్తున్నామని తెలిపారు. ఇంకా స్మార్ట్ రేషన్ కార్డులు పొందని అర్హులైన ప్రజలు రేషన్ కార్డు, ఆధార్ కార్డులతో గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీపీఓ శివశంకర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, వార్డు సభ్యులు కిషోర్ నాయక్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 'బడి మొగ్గలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 21:
పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి డా. భీంపల్లి శ్రీకాంత్ రచించిన 'బడి మొగ్గలు' పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే పాఠశాలల గురించి, ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి రచయిత పుస్తకాన్ని రూపొందించడం




అభినందనీయమన్నార. ఇది ఉపాధ్యాయ వృత్తి పట్ల రచయితకు ఉన్న గౌరవభావాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా ఇలాంటి రచనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి డా. ఐ. విజయకుమారి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే విధంగా 'బడి మొగ్గలు' పుస్తకం రూపుదిద్దుకుందని తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పాఠశాలలను, విద్యార్థులను ప్రోత్సహిస్తే వారిలో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఓ దుంకుడు శ్రీనివాస్, జి.సి.డి.ఓ అస్రాఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# జీ.ఓ.33 రద్దు చేయాలి: టీడబ్ల్యూయంఎఫ్

## ప్రజాస్వామ్యానికి జీ.ఓ. 33 పెను ముప్పు: గుండా ఉపేందర్ రెడ్డి



పాలేరు ఆగస్టు 21(ప్రజా కలం న్యూస్ ) గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు అన్యాయం చేసే విధంగా ఉన్న జీ.ఓ. నంబర్ 33ను వెంటనే రద్దు చేయాలని టీడబ్ల్యూయంఎఫ్ జిల్లా ఇన్‌చార్జి గుండా ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంపై కూసుమంచి మండల టీడబ్ల్యూయంఎఫ్ ఇన్‌చార్జి కర్ల రామారావు ఆధ్వర్యంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. జీ.ఓ. 33 కారణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీల్లో వార్డు సభ్యులకు భాగస్వామ్యం లేకపోవడంతో పేదలకు ఇళ్ల మంజూరులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. జీ.ఓ. 33 రద్దు కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెరుకుపల్లి వీరయ్య, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, ఐతగాని నవీన్, బానోత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైరాలో ఎంప్లాయ్‌మెంట్ కార్డు రిజిస్ట్రేషన్ మేళా, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం

## - జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

ఖమ్మం, ఆగస్టు–21(ప్రజా కలం న్యూస్ ) వైరా, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సౌకర్యంగా ఉండేందుకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ఖమ్మం ఆధ్వర్యంలో నేడు (ఆగస్టు 22న) ఉదయం 11.00 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, వైరాలో ఎంప్లాయ్‌మెంట్ కార్డు రిజిస్ట్రేషన్ మేళా, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ విధానంలోనే కొనసాగుతున్నప్పటికీ, వైరా, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సౌకర్యంగా ఉండేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రంతో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నేరుగా హాజరై మాన్యువల్‌గా దరఖాస్తు ఫారం నింపవచ్చని తెలిపారు. అనంతరం అభ్యర్థుల వివరాలను ఉపాధి కల్పన కార్యాలయం ద్వారా నమోదు చేసి, ఎంప్లాయ్‌మెంట్ కార్డు పొందే విధంగా అవసరమైన సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యలో ఎలాంటి కోర్సులను ఎంచుకోవాలి, వివిధ కెరీర్ అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికలు, ఉద్యోగ మేళాలు, శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలపై విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి తెలిపారు. కావున వైరా, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంప్లాయ్‌మెంట్ కార్డు రిజిస్ట్రేషన్‌తో పాటు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి కోరారు.

### సర్-2026లో ప్రతి అర్హత గల ఓటరు పేరు

# తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం

## – జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు వెంటనే నోటీసులు జారీ చేయాలి
- ఓటర్లకు 11 రకాల ధృవపత్రాలపై అవగాహన కల్పించి అవసరమైన ఆధారాలు సేకరించాలి
- సర్ పై క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహనతో అధికారులు, సిబ్బంది పనిచేయాలి



ఖమ్మం, ఆగస్టు 21(ప్రజా కలం న్యూస్) సర్–2026 ప్రక్రియలో ప్రతి అర్హత గల ఓటరు పేరును తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సర్–2026పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా కృషి చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో అనామలీస్, నో మ్యాపింగ్ కేసులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. ఇతర జిల్లాల్లో ఒక్కో నియోజకవర్గంలో సగటున 50 వేల వరకు అనామలీస్, నో మ్యాపింగ్ ఓట్లు నమోదైనప్పటికీ, ఖమ్మం జిల్లా ప్రస్తుతం కొంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని తెలిపారు. ప్రస్తుతం రెండు ప్రధాన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మొదటిది అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేయడం, రెండవది వచ్చే రెండు నెలల్లో క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించడం అని తెలిపారు. సర్ ప్రక్రియపై ప్రతి అధికారి, సిబ్బందికి క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి గుర్తించిన వివిధ రకాల అనామలీస్‌పై ప్రత్యేక అబ్స్ట్రాక్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పేర్లలో వ్యత్యాసాలు, తండ్రి–కొడుకుల వయస్సు మధ్య 15 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, తాత–మనవడి వయస్సు మధ్య 40 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, ఒకే ఓటరుకు ఆరు కంటే ఎక్కువ ఓట్లు మ్యాప్ కావడం, తదితర కారణాలతో అనామలీస్ ఏర్పడ్డాయని తెలిపారు. పేరు మార్పు, పేర్లలో వ్యత్యాసాలకు సంబంధించిన అనామలీస్ పరిష్కారంపై ఓటర్ల నుంచి పేరు మార్పుకు గల కారణాన్ని వివరిస్తూ డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. సంబంధిత ఆధారాలను పరిశీలించి కేసులను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయం స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసు అందజేసిన ప్రతి విషయాన్ని బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండాలని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పేరు వ్యత్యాసాల కేసులకు ముందుగానే విచారణ తేదీలను నిర్ణయించి, నోటీసులు జారీ చేసే సమయంలోనే వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 27 నుంచి విచారణలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మిగిలిన అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేసే సమయంలో ఓటర్ల వద్ద 11 రకాల ధృవపత్రాల్లో ఏవైనా ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంబంధిత ధృవ పత్రాలు లేని అర్హులైన ఓటర్లకు కుల ధృవ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కుల ధృవపత్రం కోసం ప్రత్యేక దరఖాస్తు నమూనా రూపొందించామని, ధృవపత్రాలు లేని ఓటర్లతో ఆ దరఖాస్తును పూర్తి చేయించి, కుల ధృవపత్రం జారీకి అవసరమైన అన్ని పత్రాలను సేకరించాలని సూచించారు. ఓటర్లకు 11 రకాల ధృవ పత్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన ఆధారాలను సమర్పించేలా వారిని చైతన్యపరచాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్హత గల ఓటరు ఓటును పునరుద్ధరించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేరు మార్పు సంబంధిత అనామలీస్‌కు శనివారం నుంచే నోటీసుల తయారీ ప్రారంభించాలని, సోమవారం నుంచి ఇతర ఓటర్లకు కూడా నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. సర్ ప్రక్రియలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఎల్ఏలను భాగస్వాములను చేసి నోటీసులు, విచారణ ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు పేరును తుది జాబితాలో ఉండేలా వారి సహకారం తీసుకోవాలని అన్నారు. విచారణ తేదీని ఒకసారి మాత్రమే వాయిదా వేసే అవకాశం ఉంటుందని, ఓటరు విచారణకు హాజరై అవసరమైన ఆధారాలు సమర్పించకపోతే తుది ఓటర్ల జాబితా నుంచి ఆ ఓటు తొలగిపోయే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. విచారణల నిర్వహణకు అవసరమైన అధికారులను నియమించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపి ఎన్నికల సంఘం అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సెక్టార్ అధికారులను గుర్తించి విచారణ ప్రక్రియలో వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు తుదిజాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్‌డీసీ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన పాదయాత్ర కు

# ఏఐపీకేఎంఎస్ సంపూర్ణ మద్దతు




**– జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు**

పాలేరు ఆగష్టు 21(ప్రజా కలం న్యూస్ ) రాజ్యాలు మారిన. రాజులు మారిన జర్నలిస్టుల ( విలేకరుల) జీవితాలు మారటం లేదని పాలకులు స్వప్రయోజనాలు చూసుకుంటారు తప్ప ప్రాణాలకు తెగించి రాత్రి పగలు అనకుండా ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావట్లేదని సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు. ఎన్నికలు రాగానే జర్నలిస్టులకు అది ఇస్తాం ఇది ఇస్తాం అని చెప్పి పబ్బం కడుపుకొని అధికారం రాగానే జర్నలిస్టు సమస్యల్ని పట్టించుకోని పాలకులు ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇండ్లు. ఇండ్ల స్థలాలు. వారి పిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య. తిరగడానికి వాహనం ఏర్పాటు చేయాలని ప్రమాద బీమా సౌకర్యాల లాంటి కల్పించాలని ఈరోజు తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ప్రముఖ ప్రత్యేక సంపాదకులు. జర్నలిస్టు అమరుడు సోయబుల్లాఖాన్ గ్రామం నుండి పాదయాత్ర చేస్తున్న జర్నలిస్టులకు ఏఐపీకేఎంఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ఈరోజు జరిగే పాదయాత్రకు రాజకీయ పార్టీలు. ప్రజా సంఘాలు. కుల సంఘాలు. ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు. మేధావులు. రైతులు. వ్యవసాయ కూలీలు పాల్గొని వారి సమస్యలు పరిష్కరించే అంతవరకు అండగా ఉండాలని హక్కులు సాధించాలి తిమ్మిడి హనుమంతరావు అన్నారు.

# పీఆర్‌టీయూ పత్రిక బలోపేతానికి కె.వి. రమణ సేవలు అభినందనీయం: ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి




ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం,ఆగస్టు 21: పీఆర్‌టీయూ పత్రిక ఉపసంపాదకులు కె.వి. రమణ పత్రికా రంగంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. భద్రాచలంలోని పీఆర్‌టీయూ ప్రాంతీయ కార్యాలయంలో కె.వి. రమణను నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగానికి సంబంధించిన అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకురావడంలో కె.వి. రమణ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. పీఆర్‌టీయూ పత్రికను మరింత బలోపేతం చేయడంలో ఆయన సేవలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శంకర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి తోటమల్ల సురేష్‌బాబు, తన్నీరు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం కె.వి. రమణకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామకృష్ణ, డి. శ్రీనివాస్, ఎస్.ఎస్. రవి, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బత్తిని సత్యన్నకు విప్లవ జోహార్లు



ఆళ్లపల్లి, ఆగస్టు 21 (ప్రజాకలం): ఆళ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ బత్తిని సత్యన్న అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న ఆయన ఆగస్టు 20వ తేదీ రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. శుక్రవారం కామ్రేడ్ బత్తిని సత్యన్న భౌతికకాయంపై సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బట్టు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సంతాప కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. కామ్రేడ్ బత్తిని సత్యన్న నిత్యం ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. ఎంతో క్రమశిక్షణతో, పట్టుదలతో తుదిశ్వాస విడిచే వరకు విప్లవోద్యమంలో పనిచేశారని అన్నారు. ఆయన మృతి న్యూడెమోక్రసీ పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. కామ్రేడ్ బత్తిని సత్యన్న ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం,కాచనపల్లి సర్పంచ్ జరుపుల కిషన్, న్యూడెమోక్రసీ, ప్రజాసంఘాల నాయకులు గౌని నాగేశ్వరరావు, జె. సీతారామయ్య, కొక్కు సారంగపాణి, డి. ప్రసాద్, పూనెం రంగయ్య, ఎం.డి. రాసుద్దిన్, మెస్సు గోపాల్, కొమరం సత్యనారాయణ, అటికం శేఖర్, హర్ష, పొడుగు నరసింహారావు, ఎట్టి నరసింహారావు, యాసారపు వెంకన్న, పర్షిక రవి, గొగ్గెల గాదె రాజు,గొగ్గెల బొజ్జన్న, పూనెం లక్ష్మణ్,పూనెం మంగ, రాంబాబు, బుచ్చన్న, యనగంటి లాజర్, బొమ్మెర్ల వీరన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసినా సర్పంచ్ వాసం సుస్మిత
- ప్రజల చిరకాల కోరిక మేరకు రోడ్డు నిర్మాణం: కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్

ఆళ్లపల్లి, ఆగస్టు 21 (ప్రజాకలం) ఆళ్లపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి. బురదమయంగా మారి అధ్వానంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ నేపథ్యంలో మండల ప్రజల చిరకాల కోరిక మేరకు బస్టాండ్ సెంటర్ నుంచి ప్రాథమిక పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ వాసం సుస్మిత కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో నిత్యం యూనియన్ బ్యాంకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా పశువులు సైతం రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై బురద, గుంతల కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వాసం శ్రీకాంత్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్ సెంటర్ నుంచి ప్రాథమిక పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించినట్లు వెల్లడించారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే మండల కేంద్ర ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వివిధ అవసరాల నిమిత్తం వచ్చే ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, వాహనదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే గ్రామ పంచాయతీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన




పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ వాసం సుస్మిత హామీ ఇచ్చారు. రహదారి నిర్మాణం పూర్తయితే మండల కేంద్రంలో రాకపోకలకు సౌకర్యం ఏర్పడటంతో పాటు వర్షాకాలంలో రోడ్డుపై ఏర్పడే బురద, గుంతల సమస్యలు కూడా తగ్గుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల చిరకాల సమస్యను గుర్తించి సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్న సర్పంచ్ వాసం సుస్మితతో పాటు పంచాయతీ పాలకవర్గానికి స్థానిక ప్రజలు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలం: ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 21, ప్రజా కలం: వార్షిక తనిఖీల్లో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లా మానోపాడ్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్, రికార్డులు, కిట్ ఆర్టికల్స్, క్రైమ్ వాహనాలను పరిశీలించారు.
ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలపై త్వరితగతిన స్పందించాలని, గ్రామాల్లో ప్రజలు, యువతతో సత్సంబంధాలు కొనసాగిస్తూ కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని అన్నారు.
సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలపై అవగాహన, వాహనాల తనిఖీలు, బీట్ పెట్రోలింగ్‌ను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని నేరాల నియంత్రణ, ఛేదనలో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.
అనంతరం పోలీస్ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడిన ఎస్పీ వారి విధి నిర్వహణ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సేవాభావం, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ, డీఎస్పీ మొక్కలు నాటారు.

# అన్నారుగూడెంలో అభివృద్ధి,పారిశుద్ధ్య పనులకు శ్రీకారం

### వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సైడ్ డ్రైనేజీలకై పరిశీలన -మాజీ ఎంపీపీ

### పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టితో పటిష్ట చర్యలు -సర్పంచ్ గొడ్ల ప్రభాకర్.

తల్లాడ ఆగస్ట్ 21, ప్రజా కలం న్యూస్ అన్నారుగూడెంలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం,మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అన్నారుగూడెం గ్రామంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. వర్షాకాలంలో రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా,నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టేందుకు పంచాయతీరాజ్ ఏఈతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన దొడ్డ శ్రీనివాసరావు,వర్షపు నీటి పారుదలకు అనుకూలంగా డ్రైనేజీ నిర్మాణాలకు అవసరమైన ప్రదేశాలను గుర్తించి, పనుల ప్రణాళికపై అధికారులతో చర్చించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



**నూతన కలుపు ముందు స్ప్రే పంపును ప్రారంభించిన సర్పంచ్ :**

అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని పిచ్చి మొక్కలు,గడ్డి తదితరాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గడ్డి మందు పిచికారి చేసే పంపును ప్రారంభించారు. గ్రామంలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.గ్రామ అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల



పాలేరు ఆగష్టు 21(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోని శుక్రవారం జుజ్జుల్ రావుపేట మాజీ ఎంపీటీసీ నవిలే సుగుణ, భర్త కొమరయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి. శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,కొమరయ్య, చిత్ర పట్టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంగట్టుసింగారం గ్రామంలో ఇటీవల మరణించిన నంద్యాల రాంచంద్రు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా, కల్యాణలక్ష్మి పథకాలను యథావిధిగా కొనసాగించాలి

**బీఆర్ఎస్ నాయకుడు కోమ్రేవార్ కిరణ్ కుమార్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ డిమాండ్**




నిర్మల్ ,ఆగస్టు 21(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): రైతు భీమా , కల్యాణలక్ష్మి పథకాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కోమ్రేవార్ కిరణ్ కుమార్,ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కబీర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ప్లేకార్డులు చేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కోమ్రేవార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు, పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిలిచిపోయిన సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శ్రీదేవికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, కుబీర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

**విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలి**

**మరిపెడ సీఐ ఎల్ పవన్ కుమార్**



మరిపెడ ప్రతినిధి ప్రజాకలం న్యూస్ ఆగస్టు 21మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీ స్కూల్ విద్యార్థులకు మరిపెడ జఐ గా పవన్ కుమార్, గాఐ గండ్రాతి సతీష్ లు సైబర్ క్రైమ్, రోడ్ ప్రమాదాలు మరియు మత్తు పదార్థాలు పై అవగహన కార్యక్రమం తో పాటు పిల్లలు నైతిక ప్రవర్తన గురించి( ఈ మధ్య కాలం లో జరిగిన ప్రిన్సిపాల్ రూప రెడ్డి హత్య, విజయనగరం లో జరిగిన కుమారుడు చేతిలో తల్లి స్పందన హత్య, మొన్న కేరళ లో 13 ఏళ్ళ బాలిక ప్రియుడి చేతిలో తాత హత్య ) ఇటువంటి సంఘటనలు ఉ దాహరణలు గా చెప్తూ, పిల్లలు నేరం చేయడానికి వాటి గల కారణాలు చెప్తూ, పిల్లలు నేర ప్రవృత్తి జోలికి పోకుండా ఉండేలా, ప్రపంచంలో అత్యధిక యువత గలిగిన దేశం భారత దేశం అని, ఇప్పుడు విద్యార్థులు రేపు దేశ భవిష్యతు కాబట్టి వారు ఏ విధంగా క్రమశిక్షణ మెలగాలో సూచనలు ఇస్తూ వారిని మోటివేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ రాంమోహన్, వైస్ ప్రిన్సిపాల్ రాజకుమార్,రాజు బాలు మహేంద్ర పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగ నియామకాల్లో అన్యాయాన్ని నిరసిస్తూ బంద్

తాండూర్: పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. బంద్ ప్రభావంతో మండలంలో సాధారణ జనజీవనం స్తంభించింది. వర్తక, వాణిజ్య సంస్థలు, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ నాయకులు బంద్‌ను పర్యవేక్షించారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తాండూర్ మండల అధ్యక్షుడు యపాల సమ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మణికుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కుర్సెంగ బాపురావు మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగ నియామకాల్లో స్థానిక ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుతం విడుదలైన నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంత అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత లేకుండా సాధారణ విధానంలో నియామకాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో మహిళలుఘనంగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజలు

### నైవేద్యం సమర్పించి లక్ష్మీదేవి వ్రతం చేసిన మహిళలు.

పాలేరు ఆగష్టు 21(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోని పలు గ్రామాలలో శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడం వలన మహిళలు తమ తమ ఇంటిలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ శు క్రవారం సందర్భంగా శ్రావణ మాసంలో లక్ష్మీదేవి అమ్మవారిని మనసారా పూజించి సకల సౌభాగ్యాలు కలగజేయాలని మండపాలను వివిధ రకాల పూలతో అలంకరించి నైవేద్యాలు సమర్పించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఉదయం 4 గంటల నుండి ఇల్లంతా శుభ్ర చేసి అమ్మవారిని అలంకరిం చి పిండి వంటలతో వంటలు చేసి పూజా కార్యక్రమం నిర్వహించి వరలక్ష్మి వ్రత కథ విధానాన్ని అర్చకులు వారికి వివరించారు. వరలక్ష్మీ వ్రతం అంటే ఆచార్యులు వివరిస్తూ శ్రావణ మాసం అంటేనే ఆధ్యాత్మికతకు, పూజలకు, వ్రతాలకు, మంగళకరమైన ఆచారాలకు విశిష్టమైన మాసం. ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించడం సనాతన సంప్రదాయంలో విశిష్టమైన ఆచారంగా కొనసాగుతోందని మహిళలు ఈ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు'వర' అంటే శ్రేష్ఠమైనది, వరాలను ప్రసాదించేది అనే భావం. అందువల్ల వరలక్ష్మీ అనగా భక్తులకు శ్రేష్ఠమైన వరాలను ప్రసాదించే శ్రీ మహాలక్ష్మీ స్వరూపం.శ్రీ వరలక్ష్మీదేవిని భక్తితో ఆరాధించడం ద్వారా సౌభాగ్యం, ఆయురారోగ్యం, సంతానం, ఐశ్వర్యం, ధనధాన్య సమృద్ధి, కుటుంబ శ్రేయస్సు, సుఖశాంతులు కలగాలని భక్తులు ప్రార్థిస్తారు.వరలక్ష్మీ వ్రతం ప్రధానంగా ముత్తయిదువులు తమ కుటుంబ సౌభాగ్యం, భర్త ఆయురారోగ్యం, సంతానాభివృద్ధి, కుటుంబ క్షేమం కోసం భక్తిశ్రద్ధలతో ఆచరించే పవిత్రమైన వ్రతంగా ప్రసిద్ధి చెందింది. ఈ వ్రతాన్ని ముత్తయిదువులు ప్రత్యేకంగా ఆచరించే సంప్రదాయం ఉంది.

వరలక్ష్మీ వ్రతానికి సంబంధించిన సంప్రదాయ కథనంలో పార్వతీదేవి – పరమేశ్వరుల సంవాదం, అలాగే చారుమతి వ్రతకథకు ప్రముఖ స్థానం ఉందిఅని .స్కంద పురాణ సంప్రదాయం ప్రకారం పార్వతీదేవి స్త్రీలకు శ్రేయస్సును కలిగించే వ్రతం గురించి పరమశివుని అడగగా, శ్రీ వరలక్ష్మీ వ్రత విధానాన్ని శివుడు వివరించి, చారుమతి కథను చెప్పినట్లు పేర్కొనబడింది.

అని అర్చకులు తెలిపారు చారుమతికి శ్రీ మహాలక్ష్మీదేవి స్వప్నంలో దర్శనమిచ్చి వరలక్ష్మీ రూపంలో తనను ఆరాధించమని అనుగ్రహించినట్లు ఆ కథనం వివరిస్తుంది.చారుమతి భక్తిశ్రద్ధల ను చూసి ఇతర స్త్రీలు కూడా ఆమెతో కలిసి వ్రతాన్ని ఆచరించినట్లు సాంప్రదాయం చెబుతుందని అర్చకులు తెలిపారు. అనంతరం ముత్తైదువులకు వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు.

## వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలి

కమాన్ పూర్ : వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలని రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ జె.వెంకటరమణ అన్నారు. ఆయన రామగుండం–3 ఏరియాలో పర్యటించారు.నూతనంగా రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయం నందు రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్క రించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాణ్యత విభాగం జి.ఎం మాట్లాడుతూ బొగ్గు నాణ్యతలో ఆర్జీత్రీ ఏరియా ముందంజలో ఉందని, ముమ్ముందు ఇలాగే కొనసాగిస్తూ, వినియోగదారునికి నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.అనంతరం వారు ఏరియా లోని ఓ.సి.పి–1 ఉపరితల గనిని సందర్శించా రు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగధిపతులు బి.టి.మురళీకృష్ణ, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, ఆసిఫ్ యాసిన్, అప్సర్ పాషా, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, రవి చరణ్, మనోజ్ ఇతర అధికారులు ఉన్నారు.

## కాసులు కురిపిస్తున్న బోడె కాకరకాయలు

అదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలో బోడకాకర ఈ సీజన్‌లో మార్కెట్లో ఎక్కడ చూసినా కనిపిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై అమ్మకాలు చేస్తున్నారు. జిల్లాలోని భీంపూర్, జైనథ్, బేల, తలమడుగు, తాంసి, ఆదిలాబాద్ రూరల్ , మండలాల్లోని పలు అటవీ ప్రాంతాల్లో ఉట్నూర్ ఏజెన్స్ ప్రాంతంలో, అటూ కవ్వాల్ అభయారణ్యం అటవీ ప్రాంతాల్లో బోడ కాకర కాయలు విరివిగా దొరుకుతాయి. పక్కనున్న మహారాష్ట్ర సరిహద్దులోని మాండ్వి, కిన్వట్, బోరీ, పాంఢ్రకవడ, ఘాటంజి తదితర ప్రాంతాల్లోను ఎక్కువగా దొరుకుతాయి. ఇక్కడి ప్రాంతవాసులు సైతం ఆదిలాబాద్‌కు తీసుకొచ్చి మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారు. ఇవి కేవలం అటవీ ప్రాంతంలోనే కాదు దట్టమైన పొదల్లో, చెట్లకు అల్లుకొని ఉన్న తీగల్లోను ఈ బోడ కాకరకాయ పెరుగుతుంది. జూలై నుంచి ఆగస్టు, సెప్టెంబర్ నెల వరకు మాత్రమే ఇవి కాస్తాయి. బోడకాకర కాయలు సహజంగా లభిస్తాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో బోడ కాకరలు ఎక్కువగా దొరుకుతున్నాయి. ఆదిలాబాద్ రైతు బజార్‌తోపాటు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్‌లపై అమ్మకాలు చేస్తున్నారు. అమ్మకాలు చేసే వారు ఎక్కువగా అడవుల్లో బుర్క పిట్టలు, ఇతర అడవి ప్రాంతాల వనరులపై ఆధారపడి జీవిస్తుంటారు. ఈ సీజన్‌లో మాత్రం బోడకాకరలను ఎక్కువగా వీరే తీసుకొస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో బోడకాకర కిలో రూ.200 ధర పలుకుతోంది. ఒక్క రోజు ఒక్కొక్కరు చొప్పున సుమారు వెయ్యి, నుంచి 2వేల వరకు అమ్మకాలు చేసి ఉపాధి పొందుతున్నారు. బోడకాకరను తెంపడం కొంచెం కష్టంగా ఉంటుంది. ఉదయం వేకువ జామున అడవుల్లోకి వెళ్ళి చెట్ల పొదల్లో విష కీటకాల నుంచి తమను తాము రక్షించుకుంటూ ఈ బోడ కాకరలను సేకరిస్తున్నామని రాథోడ్ వివరించారు. జిల్లాలో ఎక్కువగా అడవుల్లో తమ సామాజిక వర్గానికి చెందిన వారు బోడకాకర సేకరిస్తూ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో రూ.200కేజీ అమ్ముతున్నామన్నారు. వచ్చిన డబ్బులతో తమ కుటుంబం కోసం వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తున్నామని, ఈ సీజన్‌లో మాత్రమే సెప్టెంబర్ వరకు దొరుకుతాయని అన్నారు.ప్రస్తుతం శ్రావణమాసం సందర్భంగా ఎక్కువగా అందరు మాంసాహారాన్ని మానేసి బోడ కాకరను తింటున్నారు. వానాకాలంలో చికెన్, మటన్ కంటే ఔషధ గుణాలున్న బోడ కాకరకాయ తింటే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం తక్కువ అని డాక్టర్లు సైతం చెబుతుంటారు. చాలామంది



శ్రావణమాసంలో మాంసాహారానికి దూరంగా ఉంటారు. ఈ బోడ కాకరకాయను కొన్ని ప్రాంతాల్లో ఆగాకర, బొంత కాకర, అడవి కాకర, వంటి పేర్లతో కూడా పిలుస్తారు. మరాఠీ, హిందీ భాషల్లో ఇక్కడి ప్రాంత వాసులు కర్టులే, కంటోలా అని పిలుస్తారు. సాధారణ కాకరకాయతో పోలిస్తే చిన్నగా, పైభాగంలో ముళ్లలాంటి పొరతో కనిపించే ఈ కూరగాయకు ఈ సీజన్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. రుచి మాత్రమే కాకుండా ఇందులో పలు రకాల పోషకాలు ఉండటం దీని ప్రత్యేకత. బోడ కాకరకాయలో పీచు, విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ కె, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు లభిస్తాయి. అంతేకాకుండా యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కలిగిన ఫైటోన్యూట్రియెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలో కణాలను దెబ్బతీసే ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఈ బోడకాకరలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గడానికి పీచు సహాయపడుతుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువును నియంత్రించుకోవాలనుకునేవారు కూడా దీన్ని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. ఎక్కువ నూనెతో కాకుండా తక్కువ నూనెతో వండితే మరింత ఆరోగ్యకరమైన ఎంపికగా ఉ ంటుంది. వర్షాకాలంలో లభించే ఈ కూరగాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఉండటం వల్ల శరీర రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన పోషకాలను అందించడంలో కూడా తోడ్పడుతుంది. చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడే పోషకాలు ఇందులో ఉండటం మరో ప్రయోజనం.బోడ కాకరకాయతో పులుసు, కూర, వేపుడు, పొడి, బిర్యానీ వంటి వంటకాలు చేసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాల కోసం ఎక్కువ నూనె, ఉప్పు కలపకుండా వండటం మంచిది. మధుమేహం లేదా బీపీకి మందులు వాడుతున్న వారు ఆహారంలో మార్పులు చేసే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి.

## మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరం

కొత్తపల్లి : మహిళలు, బాలికల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్‌పై ఆత్మకూరు పోలీస్ సబ్‌డివిజన్ శక్తి యాప్ అవేర్‌నెస్ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లా ఎస్పీ రాజశ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు, ఆత్మకూరు డీఎస్పీ ఆర్. రామాంజినాయక్ ఉత్తర్వులతో, ఆత్మకూరు రూరల్ సీఐ ఎం. సురేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు.కొత్తపల్లి మండలంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపల్లి మండల పొదుపు సంఘాల మహిళా లీడర్లు, ప్రజలకు శక్తి యాప్ వినియోగం, మహిళల భద్రతకు అందుబాటులో ఉన్న అత్యవసర సేవలపై అవగాహన కల్పించారు. కొత్తపల్లి ఏపీఎం పుల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాములపాడు ఏఎస్ఐ షేక్ నూర్ అహమ్మద్, ఉమెన్ హోంగార్డు సుప్రియ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111, అత్యవసర సమయంలో 112, 100, మహిళల సహాయం కోసం 181, చిన్నారుల రక్షణ కోసం 1098, సైబర్ నేరాలపై ఫిర్యాదులకు 1930 నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు, బాలికలు ఎవరైనా ఇబ్బందులకు గురైతే భయపడకుండా శక్తి యాప్ ద్వారా పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.అదేవిధంగా పోక్సో చట్టం, బాల్యవివాహాల నిరోధం, బాలలపై నేరాల నివారణపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేయడం చట్టవిరుద్ధమని, అలాంటి ఘటనలు తెలిసిన వెంటనే 112 లేదా 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు చేసిన ఘనత

## పువ్వాడ అజయ్ కుమార్ కే దక్కుతుంది

**– మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్**



ఖమ్మం ఆగష్టు 21(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం జర్నలిస్టులకు 23 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, అందుకు సంబంధించి జీవో జారీ చేసిన ఘనత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించి, వారి చిరకాల కోరికను నెరవేర్చేందుకు పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేశారని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో 23 ఎకరాల భూమికి రాష్ట్ర కేబినెట్ నుంచి ఆమోదం తీసుకుని, ఆ స్థలాన్ని హౌసింగ్ సొసైటీకి బదలాయిస్తూ జీవో జారీ చేయించారని వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమం విషయంలో విఫలమైందని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ తీసుకున్న చొరవ చేసిన కృషి ఫలితంగా మంజూరైన ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు కేటాయించే ప్రయత్నం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని ఆరోపించారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రమేనని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

## ఆగస్టు 23న 'ఛలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

### పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి: ఉద్యోగ సంఘాల నాయకులు



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 21, ప్రజా కలం: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' భారీ బహిరంగ సభ పోస్టర్‌ను శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలపై ఐక్యంగా తమ వాణిని వినిపించేందుకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 23న మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ నుంచి ఆగస్టు 23న ఉదయం 10 గంటల నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మంజుల, తహసీల్దార్ లక్ష్మి, టీజీఈ–జేఏసీ చైర్మన్ నాగార్జున గౌడ్, ఎస్టీఓ వెంకట్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి ప్రసాద్‌తో పాటు కాంట్రిబ్యూటరీ పెన్షన్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, గౌరవ అధ్యక్షుడు బుచ్చన్న, ఉపాధ్యక్షులు ఎల్లస్వామి, పాల్వాయి లక్ష్మీనారాయణ, ఐడీఓసీ ఇన్‌చార్జ్ పరుశరామ్, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, మురళి, కొండాపురం ప్రతాప్, సురేష్, భరత్ కుమార్, షఫీ, నల్లన్న, షీభా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు వేగం పెంచాలి

**– ఆర్అండ్ఆర్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి**

**– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 21, ప్రజా కలం:

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, ఆర్అండ్ఆర్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ప్రాజెక్టులకు అవసరమైన నిధులు విడుదలైనందున పనులను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భూసేకరణ, పరిహారం, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతులు, పెండింగ్ చెల్లింపులు తదితర సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులకు ప్రాజెక్టుల పురోగతిపై పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రవర్తన ఒక లెక్చరర్ ఆవేదన

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 21.



ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎప్పుడూ విద్యార్థులకు శత్రువులు కాదని, వారి ప్రవర్తనలో సానుకూల మార్పు తీసుకురావడానికి, ఒక పరిపూర్ణ విద్యార్థిగా తీర్చిదిద్దడానికి తరగతి గదిలో నిరంతరం శ్రమిస్తూ ఉంటారని స్టూడెంట్ కౌన్సిలర్ బి.శివకుమార్ తెలియజేశారు. గురువారం జరిగిన రూపా రెడ్డి హత్య నన్ను ఎంతగానో కలిచివేసింది. ?మారుతున్న కాలంలో విద్యార్థులు చెడు స్నేహాలు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు మరియు మొబైల్ ఫోన్లకు బానిసలై విచక్షణ, నైతిక విలువలను కోల్పోవడం అత్యంత బాధాకరం. ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల అడుగుజాడలను, ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ, సరైన మార్గదర్శకత్వం చేయాలని బి.శివకుమార్ కోరారు. ?ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ పునరావృతం కాకూడదని ఆశిస్తూ, రూపా రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా గజ్జల రాంచందర్ నియామకం

మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా గజ్జల రాంచందర్ నియమితులయ్యారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ద్వారా గజ్జల రాంచందర్ కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీధర్ పూర్తి సహకారం అందించారు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీధర్ కి, అలాగే పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి గజ్జల రాంచందర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గజ్జల రాంచందర్ మాట్లాడుతూ, ఎస్సీ సామాజిక వర్గాల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజలకు, పార్టీకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.గజ్జల రాంచందర్ నియామకం పట్ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీధర్, జిల్లెలగూడ--మీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సిద్ధాల శ్రీశైలం, సీనియర్ నాయకులు పల్లె పాండు, సిద్ధాల బాలప్ప, బల్వంత్ రెడ్డి,,స్.మల్లేష్,అర్జున్, ఎస్.సాంబ శివ,శ్రీను, సైదులు యువజన నాయకులు పాల్గొని గజ్జల రాంచందర్ కి శుభాకాంక్షలు తెలిపారు.




# అటవీ ప్రాంత సంరక్షణ కోసం సమన్వయంతో కృషి చేయాలి

## - జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా



నిజామాబాద్ : జిల్లాలో అటవీ ప్రాంత సంరక్షణ కోసం వివిధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, అటవీ భూముల ఆక్రమణల నిరోధం, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ శాఖ అధికారులు, సిబ్బందిపై దాడులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు చేపట్టడం, వనమహోత్సవం కింద విరివిగా మొక్కలు నాటడం, జల సంరక్షణ కార్యక్రమాల అమలు, వాల్టా చట్టం అమలు, అనువైన అటవీ ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం తదితర అంశాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో అటవీ శాఖపరంగా నెలకొని ఉన్న పరిస్థితుల గురించి జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ పాటిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో 20 శాతానికి పైగా 86947.11 హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి ఉందని తెలిపారు. అయితే, సిరికొండ, కమ్మర్పల్లి, కాల్పోల్ తండా, డీ.బీ.తండా, చందూర్ తదితర ప్రాంతాలలో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, కబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల తోడ్పాటు అవసరం ఉందని అన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, అటవీ ప్రాంత సంరక్షణకు ఆయా శాఖలు ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కు తప్పకుండా తగిన సహకారం అందించేలా చూస్తామన్నారు. అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన చట్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి ఆయా గ్రామాలలో విరివిగా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అన్ని చర్యలు చేపట్టాలని, చిరుతలు, ఇతర వన్యప్రాణులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్న చోట వాహనాల వేగాన్ని నియంత్రించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అటవీ సంపద పరిరక్షణ కోసం జిల్లాలో అవసరమైన సరిహద్దు ప్రదేశాలలో చెక్ పోస్టుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జల సంరక్షణ, భూగర్భ జల వనరుల పెంపు కోసం అటవీ ప్రాంతాలలో చెక్ డ్యాంలను నాణ్యతతో నిర్మించాలని, వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ఆర్మూర్ నగర వాటిక, నిజామాబాద్ లోని ఖిల్లా, నందిపేట లోని ఎస్సారెస్పి బ్యాక్ వాటర్ ఏరియా, అంకాపూర్ లోని మోడల్ స్కూల్ తదితర చోట్ల అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, ట్రైనీ ఆర్డీఓ సందీప్, ఏ.సీ.పీలు ప్రకాశ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, అటవీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్యాస్ బండపై రూ.40 బాదుడు

## - డెలివరీ, ట్రాన్స్‌పోర్ట్ పేరుతో అదనపు వసూళ్లు...

బోనకల్ : పల్లె ప్రజలే టార్గెట్‌గా మారారా? బోనకల్ గ్రామంలోని వత్సవాయి రోడ్డులో ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ వ్యవహారంపై గ్రామీణ వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డెలివరీ, ట్రాన్స్‌పోర్ట్ చార్జీల పేరుతో ఒక్కో గ్యాస్ సిలిండర్‌కు రూ.35 నుంచి రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.మండల కేంద్రం నుంచి తమ గ్రామాల వరకు గ్యాస్ వాహనం వస్తుందనే విషయాన్ని ఆసరాగా చేసుకుని అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. అదనపు డెలివరీ చార్జీ తీసుకుంటున్నప్పటికీ కనీసం ఇంటి గుమ్మం వరకు సిలిండర్‌ను తీసుకెళ్లి దింపడం లేదని ఆరోపిస్తున్నారు.పల్లె ప్రజల అవసరమే ఆసరానా?గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి తప్పనిసరి నిత్యావసరం కావడంతో.. దాని కోసం వినియోగదారులు తప్పనిసరిగా ఏజెన్సీపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అదనపు చార్జీలపై ప్రశ్నిస్తే మేము ప్రజల కోసమే పనిచేస్తున్నాం.. కనీసం బండకు రూ.40 ఇవ్వలేరా?" అంటూ ఘాటుగా సమాధానం చెబుతున్నారని వినియోగదారులు అంటున్నారు.

3దీంతో తమ సమస్యను ప్రశ్నించేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొందరు వాపోతున్నారు. బిల్లు లేదు.. బుక్కులో సంతకమే!ఇక బిల్లు విషయంలోనూ వినియోగదారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సిలిండర్ తీసుకున్న తర్వాత సరైన బిల్లు ఇవ్వకుండా బుక్కులో సంతకం మాత్రమే తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. బిల్లు అడిగితే "సంతకమే బిల్లు" అంటూ సమాధానం ఇస్తున్నారని చెబుతున్నారు.దీంతో సిలిండర్ అసలు ధర ఎంత? అదనంగా తీసుకుంటున్న రూ.35-40 ఏ చార్జీకి సంబంధించినది? అనే విషయాల్లో గ్రామీణ వినియోగదారులకు స్పష్టత లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మహేశ్వరం మండల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా కప్పల రాజు

## మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నియామకం

మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా పరిధిలోగల మహేశ్వరం నియోజవర్గం తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ మహేశ్వరం మండల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా కప్పల రాజును నియమిస్తూ



ఉత్తర్వులు జారీ చేయడంతో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. ఇది ఒక పదవి కాకుండా బాధ్యతగా భావిస్తూ మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించి ప్రతి ఒక్కరు కలుపుకొని పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని కప్పల రాజు తెలుపుతూ. నన్ను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా చైర్మన్ క్యారగారి శ్రీధర్ కి కిచెన్న లక్ష్మారెడ్డి కి,దీపా భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. 67 డివిజన్ అధ్యక్షులు అయినాల విజయ భాస్కర్ రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ ఉపాధ్యక్షులు బరిగల నరసింహ. జనరల్ సెక్రెటరీ. బాకీ సల్మాన్. వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్. బూడిద శ్రీకర్ గౌడ్. సెక్రటరీ చిప్ప సురేష్. మాజీ మాజీ 8 అధ్యక్షులు తొండపల్లి గిరి. మహేశ్వరం మండల్ కోఆర్డినేటర్ బూసన్న స్వామి వీరేష్ నాయక్. కప్పల జై సూర్య. చింటూ. రావుల లింగం. పవన్. భార్గవ్. భరత్. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో విద్యార్థి మృతి

## ప్రిన్సిపల్, హెచ్ ఓ డి ని సస్పెండ్ చేసే వరకు ఏబివిపి ఉద్యమం ఆగదు

## మహేశ్వరం ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రణీత్

మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా కలం)



ప్రిన్సిపల్, హెచ్ ఓ డి నిర్లక్ష్యంతో విద్యార్థి మృతి చెందాడు అని మహేశ్వరం ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రణీత్ మండిపడ్డారు.శుక్రవారం మహేశ్వరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి సుప్రతిక్ (వయసు 16) మృతి కి ఉపాధ్యాయులు నిర్లక్ష్యం అని తెలిపారు.ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ జీతం పై ఉన్న చిత్తశుద్ధి విద్యార్థి పై లేదా అని మండిపడ్డారు.విద్యార్థి నీ తల్లితండ్రుల అనుమతి లేకుండా బయటికి ఎట్లా వెళ్ళారు అని ప్రశ్నించారు. సుప్రతిక్ విద్యార్థికి న్యాయం చేయాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.ప్రిన్సిపాల్, హెచ్ ఓ డి ని సస్పెండ్ చేసే వరకు ఏబివిపి ఉద్యమం ఆగదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వనవాసి కో కన్వీనర్ రాజేష్,నగర ఉప కార్యదర్శి అభిలాష్,ఉపాధ్యక్షుడు బన్నీ,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్, సాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిన్న నల్గొండ... ఇవాళ వరంగల్...

## కాంగ్రెస్‌లో కల్లోలం

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమయ్యాయి. అధికార కాంగ్రెస్‌లో అంతర్గత ముసలం రోజు రోజుకూ ముదురుతోంది. ఒకవైపు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేస్తున్నారు. మొన్నటి వరకు మంత్రి పదవి కోసం ప్రయత్నించాడు. విఫలం కావడంతో తిరుగుబాట పట్టారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా పరకాల జరిగిన బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలు మరోమారు చర్చనీయాంశమయ్యాయి. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించాయి. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయించాలని, ఆయనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఇవి తన మంత్రివర్గ సహచరురాలు కొండా సురేఖకు షాక్ ఇచ్చాయి. పరకాల సీటు తన కూతురుకు ఇప్పించాలని మంత్రి కంటున్న కలలు కల్లలయ్యాయి. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా సురేఖకు, ఇతర ఎమ్మెల్యేలకు మధ్య సఖ్యత కొరవడింది. కొండాపై ఇటీవలే ఉమ్మడి జిల్లా నేతలు సీఎంకు, పీసీసీ చీఫ్‌కు ఫిర్యాదు చేశారు. కొండా మురళి అరాచకాలనూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో పరకాల సభలో రేవంత్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషిని ప్రశంసించారు. ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన పనులను గుర్తు చేస్తూ, వచ్చే ఎన్నికల్లో కూడా ఆయననే గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఇది సాధారణ ప్రోత్సాహం కాకుండా, స్పష్టమైన రాజకీయ సంకేతం. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా, సీఎం స్థాయిలో ఇలా పేరు తీసుకుని మాట్లాడటం అరుదు. దీంతో పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్‌రెడ్డికి అధికార పార్టీలో బలమైన మద్దతు ఉన్నట్లు స్పష్టమైంది.మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి గత కొన్ని నెలలుగా తమ కుమార్తె సుష్మితను పరకాల నుంచి బరిలోకి దించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కుటుంబం పరకాలను తమ రాజకీయ కంచుకోటగా భావిస్తూ, సుష్మితను తదుపరి తరం నాయకురాలిగా నిలబెట్టాలని చూస్తున్నారు. గతంలో కూడా సురేఖ పరకాల నుంచి పోటీ చేసిన నేపథ్యం ఉంది. కానీ సీఎం నేరుగా ప్రస్తుత ఎమ్మెల్యే పేరు చెప్పి మద్దతు తెలపడంతో కొండా కుటుంబం ఆశలు ఆవిరయ్యాయి. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, సీఎం ఉమ్మడి వరంగల్ పర్యటనలో కొండా సురేఖ-మురళి దంపతులు హాజరు కాలేదు. మేడారం నుంచి పరకాల వరకు జరిగిన కార్యక్రమాల్లో వారు కనిపించకపోవడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది.ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సమతుల్యతను సూచిస్తోంది. సీఎం స్థానిక ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇస్తూ, కుటుంబ రాజకీయాలకు దూరంగా ఉండాలనే సందేశం ఇచ్చినట్లు కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి బలమైన స్థానిక నాయకుడిగా ఉన్నారు. ఆయనను కొనసాగించడం ద్వారా పార్టీలో స్థిరత్వం కాపాడుకోవాలని సీఎం భావించి ఉండవచ్చు. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. టిక్కెట్ పంపిణీ అధికారికంగా జరగాల్సి ఉంది. కొండా కుటుంబం ఇప్పుడు ఎలా స్పందిస్తుందో, సుష్మిత ఏమి చేస్తారో చూడాలి. పార్టీలోని ఇతర నాయకులు కూడా ఈ సంకేతాన్ని గమనిస్తూ ఉంటారు.మొత్తంగా చూస్తే పరకాల సభ ద్వారా కొండా కుటుంబం పెద్ద అండ కోల్పోయినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే సురేఖ పనితీరుపై సీఎం అసంతృప్తిగా ఉన్నారు. ఆమెకే వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తారా లేదా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు ఆమెతోపాటు ఆమె కుటుంబానికి షాక్ ఇచ్చారు. సీఎం స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది.

# పిల్లల కోసం... ఆంధ్రను మించి తమిళనాడు

చెన్నై : ప్పటి వరకు ఇద్దరే ముద్దు అని ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వాలు ఇప్పుడు ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని ప్రోత్సహిస్తున్నాయి. మూడో బిడ్డ పుడితే నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పుడు అదే బాటలో వెళ్తున్న తమిళనాడు సీఎం విజయ్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు విజయ ప్రభుత్వం, మూడో బిడ్డ పుట్టినప్పుడు ఇచ్చే ప్రసూతి సెలవును 12 వారాల నుంచి 365 రోజులకు అంటే ఒక ఏడాదికి పెంచింది. రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులకు పెద్ద ఉపశమనం కల్పించింది. అసెంబ్లీలో శాఖాపరమైన డిమాండ్లపై జరిగిన చర్చ సందర్భంగా తమిళనాడు మంత్రి డి. శరత్‌కుమార్ ఈ ప్రకటన చేశారు. ఇప్పటివరకు మొదటి ఇద్దరు పిల్లలకు మాత్రమే 365 రోజుల సెలవు ఇచ్చేవారని, మూడో బిడ్డకు ఈ పరిమితి 12 వారాలుగా ఉండేదని, ఇప్పుడు రెండింటినీ సమానం చేశామని ఆయన తెలిపారు.తమిళనాడు అసెంబ్లీలో ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ, ప్రభుత్వం సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఒక మంత్రి తెలిపారు. త్వరలో అధికారిక ప్రభుత్వ ఉత్తర్వు జారీ అవుతాయి. ా.ప్రస్తుత నిబంధనల ప్రకారం, ఇద్దరికంటే తక్కువ మంది పిల్లలు ఉన్న సాధారణ మహిళా ఉద్యోగులు మాత్రమే 365 రోజుల ప్రసూతి సెలవుకు అర్హులు.

రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రసూతి సెలవు కాలాన్ని క్రమంగా పెంచుతూ వచ్చింది. ప్రారంభంలో ఉన్న 90 రోజుల సెలవును 2011లో ఆరు నెలలకు, ఆ తర్వాత 2016లో తొమ్మిది నెలలకు, జూలై 2021లో పూర్తి 365 రోజులకు (ఒక సంవత్సరం) పెంచారు.సుప్రీంకోర్టు ఆదేశాలు,రాష్ట్ర ప్రభుత్వ సవరణల ప్రకారం, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలున్న మహిళా ఉద్యోగులకు కేవలం 12 వారాల (84 రోజుల) పూర్తి వేతనంతో కూడిన ప్రసూతి సెలవు మాత్రమే లభించేది. ఇప్పుడు విజయ్ ప్రభుత్వం, మూడో బిడ్డకు కూడా వర్తించే విధంగా ఒక సంవత్సరం ప్రసూతి సెలవును ప్రకటించింది.

# ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న కేరళ కు చెందిన అజయ్ కుమార్ కె ఎలియాస్ అజయన్ (57) పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ లు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కేరళ కు అజయ్ కుమార్ కె ఎలియాస్ అజయన్ (57) క్లాత్ మర్చంట్ ఉంటూ ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఇతనిపై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ సిఫారసు చేసింది. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఇతనిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇతను ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. ఇతనిపై ఆరు ఎర్రచందనం కేసులు ఉన్నాయి.

# విమర్శనాత్మక వార్తలపై జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు...

న్యూఢిల్లీ : ప్రభుత్వాన్ని విమర్శిస్తూ జర్నలిస్టులు వార్తలు లేదా కథనాలు రాశారనే కారణంతో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛను గౌరవించాలని పేర్కొంది.

# ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా కలం)

మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మహేశ్వరం మండల నాయకుడు భరత్ ఇటీవల బైక్‌పై నుంచి



కిందపడి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి భరత్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్యులను అడిగి భరత్ ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం భరత్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.భరత్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో భరత్ కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.భరత్ త్వరగా కోలుకోవాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.



# పేదలకు సీఎం సహాయనిధి ఎంతో మేలు.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 21.

గొడుగుపల్లి గ్రామానికి చెందిన పిట్ల స్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కృషితో రూ.60 వేల చొప్పున రెండు చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను శుక్రవారం స్థానిక సర్పంచ్ మద్దెల వనజ స్వామి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి, మద్దెల మల్లేష్, నల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదకర సైకిల్ రైడర్‌ను.. పోలీసుల కౌన్సెలింగ్

గజ్వేల్:21 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

జాతీయ రహదారిపై ప్రమాదకరంగా సైకిల్ నడుపుతూ,ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన సైకిల్ రైడర్‌ను గజ్వేల్ టౌన్, ట్రాఫిక్ పోలీసులు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో




ఆధారంగా పోలీసులు సాంకేతికంగా విచారణ చేపట్టి రైడర్‌ను గుర్తించారు. అనంతరం గజ్వేల్ టౌన్ ఎస్‌హెచ్ఓ రవి కుమార్, ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ ల సమక్షంలో సైకిల్ రైడర్‌తో పాటు అతని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.జాతీయ రహదారిపై ప్రమాదకరంగా సైకిల్ నడపడం, స్టంట్లు చేయడం వల్ల రైడర్ ప్రాణాలతో పాటు ఇతర వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పోలీసులు వివరించారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదకర రైడింగ్, స్టంట్లకు పాల్పడకుండా రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి, రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని పోలీసులు కోరారు.జాతీయ రహదారులు,ప్రధాన రహదారులపై ప్రమాదకర డ్రైవింగ్,రైడింగ్,స్టంట్లకు పాల్పడి తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని గజ్వేల్ టౌన్,ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: బీఎంఎస్

గజ్వేల్:21 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో నెలకొన్న పలు కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీఎంఎస్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డిపో అధ్యక్షురాలు జి.లక్ష్మి, కార్యదర్శి సాయి కిషోర్ మాట్లాడుతూ డ్రైవర్లు,కండక్టర్లు ఆత్మాభిమానంతో విధులను నిర్వర్తిస్తూ డిపో అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. సీనియారిటీ ప్రకారం డ్రైవర్లు, కండక్టర్లకు శాశ్వత డ్యూటీ చార్ట్ ఏర్పాటు చేయాలని,కేఎంపీఎల్ విషయంలో డ్రైవర్లపై మానసిక ఒత్తిడిని తగ్గించాలని కోరారు.

నూతనంగా నిర్మించిన గజ్వేల్ బస్టాండ్‌లో ఆన్‌డ్యూటీ సిబ్బంది భోజన విరామ సమయంలో విశ్రాంతి తీసుకునేందుకు బెంచీలు,కుర్చీలతో కూడిన రెస్ట్‌రూమ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే,సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డిపోలోని వాటర్ ప్యూరిఫైయర్‌ను మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలని, నైట్ ఔట్ సర్వీసులు నిర్వహించే సిబ్బందికి జేబీఎస్, ఎంజీబీఎస్‌లలో బెడ్లతో కూడిన రెస్ట్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో కార్మికుల కృషితో మెదక్ రీజియన్‌లో మొదటి శ్రేణిలో, రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ స్థాయిలో నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. కార్మికుల సేవలను గుర్తించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిపో మేనేజర్‌ను కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బీఎంఎస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి.బాబు,ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ టీవీ కృష్ణ, సీనియర్ నాయకులు రమేష్, రామచంద్రం,వెంకటేష్,కార్యవర్గ సభ్యులు ఖాజా పాషా,వినయ్,చందు తదితర ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.






# ప్రిన్సిపాల్ రూపారెడ్డి కి నివాళి అర్పించిన ట్రపస

## పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

## :ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి

కూకట్ పల్లి, ఆగస్టు 21, ప్రజా కలం ప్రతినిధి:

విద్యార్థుల చేతుల్లో దారుణ హత్యకు గురైన రూపారెడ్డి కి తెలంగాణ గుర్తింపు పొందిన అఫర్డబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రపస) గ్రేటర్ కమిటీ ఘనంగా నివాళులర్పించింది. శుక్రవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి కోవొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా తెగపడటం దారుణమన్నారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు అనుచితంగా ప్రవర్తించడం తరచుగా అక్కడక్కడ వెలుగు చూస్తూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులకు నియంత్రణ లేకపోవడం వాళ్లే ఇలాంటి సంఘటనలకు దారితీస్తుందని వారు వాపోయారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు లాంటి వాటిపై పాఠశాల ఆవరణలో తరచుగా అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యతాయుతంగా పిల్లల పట్ల వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ నేటి సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడమే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లిదండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాలు పేరుతో ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లలకు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలో ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు బిర్రు ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, నర్సింహాలు, సి హెచ్ నర్సింహా గౌడ్, వీరన్న, మండల సంఘం నాయకులు కోలా వెంకటేష్, వినోద్ జాదవ్, దయాకర్ జనార్దన్, శ్రీశైలం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

## తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం: ఎన్‌సి.రాజమౌళి




గజ్వేల్:21 ఆగస్టు
( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలను ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు,లయన్స్ క్లబ్ సభ్యులు,పద్మశాలి సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు లక్ష్మణ్‌ను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి మాట్లాడుతూ తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తలకొక్కుల లక్ష్మణ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.అనంతరం తలకొక్కుల లక్ష్మణ్ కుమారులు దుర్గాప్రసాద్,మధుసూదన్ మాట్లాడుతూ తమ తండ్రి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లక్ష్మణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని,మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు డాక్టర్ కుమార స్వామి,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు దేవదాస్,యువజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,లయన్ పరమేశ్వర చారి, ఎర్రం శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ,మల్లేశం గౌడ్, రాజారాం, ఎల్లం రాజు వాసు,వెంకటేష్, శ్రీనివాస్, తలకొక్కుల లక్ష్మణ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య యాత్రకు ఘన స్వాగతం పలికిన బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందా చంద్రశేఖర్ రెడ్డి



బాలాపూర్, ఆగస్టు 21,ప్రజా కలం :

బిజెపి ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా "మార్పు రావాలి" అనే నినాదంతో చేవెళ్లలో ఈ నెల 17న ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర ఈరోజు బాలాపూర్ మండలానికి చేరుకుంది.ప్రజా చైతన్య యాత్రకు బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందా చంద్రశేఖర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.యాత్ర సందర్భంగా బాలాపూర్ మండల ప్రజలను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి జంగాన్న, రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర చారి ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను ఇబ్బంది పెడుతోందని, ఈ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి బాలాపూర్ మండల సమితి తరపున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందా చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రెడ్డి నాయక్, పిచ్చిరాజు, శత్రు నాయక్, అంజయ్య,మహిళా కార్యదర్శులు యాదమ్మ, నిర్మల, లక్ష్మి తదితరులు కామ్రేడ్లు పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యకు త్వరలో పరిష్కారం

## బీరంగూడ సమస్యపై శశిధర్‌రెడ్డి దృష్టి..

పటాన్‌చేరు,ఆగస్టు 21 (ప్రజా కలం) ప్రతినిధి

అమీన్పూర్ సర్కిల్ బీరంగూడ డివిజన్ పరిధిలోని నారాయణరెడ్డి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.కాలనీలోని డ్రైనేజీ పనులను అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.అనంతరం సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించి,పనుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.కాలనీలో అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని శశిధర్ రెడ్డి తెలిపారు.ప్రజా సమస్యను స్వయంగా పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపిన శశిధర్ రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు హేమంత్, శంకర్, దాసు, లింగం, ప్రసాద్, పవన్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు..



# మంతూర్ బొడ్రాయి పండగకు ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి ఆహ్వానం.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 21.

మంతురు గ్రామంలో నిర్వహించనున్న బొడ్రాయి పండగకు మెదక్ శాసన మండలి సభ్యులు డాక్టర్ యాదవ రెడ్డిని గ్రామ సర్పంచ్ పర్వేజ్, ఉపసర్పంచ్ సంతోష్, గ్రామానికి చెందిన భాగారెడ్డిలు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొడ్రాయి పండగకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి అందజేశారు. మంతురు గ్రామంలో బొడ్రాయి పండగను గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. పండగకు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి సంబంధించిన పలు విషయాలను ఎమ్మెల్సీ యాదవ రెడ్డితో వారు చర్చించారు.

# రైతులను వేధిస్తున్న ఫర్టిలైజర్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలి.

దుబ్బాక ప్రజాకలం, ఆగస్టు 21:



కృత్రిమ ఎరువుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్‌ను వెంటనే రద్దు చేయాలని రాంసాగర్ గ్రామానికి చెందిన రైతు షేక్ మోయిన్ డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా యాప్ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. యాప్‌లో ఫర్టిలైజర్ షాపుల చిరునామాలు సరిగా లేకపోవడంతో 30 నుంచి 50 కిలోమీటర్ల దూరంలోని దుకాణాల్లో యూరియా బుక్ అవుతోందని తెలిపారు. యూరియా కోసం వెళ్తున్న రైతుల నుంచి అదనపు ధరలు వసూలు చేస్తున్నారని, యూరియాతో పాటు నానో యూరియా, నానో డీఏపీ, నైట్రోజన్, పొటాషియం తదితర ఉత్పత్తులను కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తున్నారని ఆరోపించారు.రైతుల పెట్టుబడి భారం తగ్గించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడుతున్న ఫర్టిలైజర్ షాపులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్.

దుబ్బాక ప్రజాకలం ఆగస్టు 21: రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లి గ్రామానికి చెందిన ఉడిది అనసూయ--యాదగిరి దంపతుల కుమార్తె ఉడిది కీర్తి--కృష్ణ ముదిరాజ్ వివాహ వేడుకలు శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని జీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూర్ తదితరులు పాల్గొన్నారు.



# గోద్రేజ్ యమ్మీస్ వర్షాకాలపు 100 లోపు ఫ్రోజన్ స్నాక్స్

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజాకలం) :

ఈ సీజన్‌లో గోద్రేజ్ యమ్మీస్ తన నాలుగు రకాల పాపులర్ ఫ్రోజన్ స్నాక్స్ ను స్విగ్గీలో 100 లోపు ధరలకే అందిస్తూ, రోజువారీ స్నాకింగ్‌ను మరింత సులభతరం చేస్తోంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా చికెన్ నగ్గెట్స్




99, చీజ్ కార్న్ నగ్గెట్స్ 89, పొటాటో బైట్స్ 89 లకే లభిస్తున్నాయి. కేవలం నిమిషాల్లోనే తయారు చేసుకోగలిగే ఈ స్నాక్స్ శ్రేణి, వర్షాకాలపు రోజువారీ సందర్భాలైన- వర్క్-ఫ్రమ్-హోమ్ బ్రేక్స్, ఆఫీస్ స్నాకింగ్, సాయంత్రం చాయ్-టైమ్, హాయిగా మూవీ చూసే సమయాలకు... సౌకర్యాన్ని, తక్కువ ధరను మరియు విభిన్న రుచులను ఒకేచోట అందిస్తుంది.

గోద్రేజ్ యమ్మీస్ STTEM రిపోర్ట్ 2.0' ప్రకారం, 72% మంది భారతీయులు తమ ఫ్రోజన్ స్నాక్స్ ఎంపికలు మూడ్‌పై ఆధారపడి ఉంటాయని అంగీకరించారు. ఈ పాపులర్ ఫ్రోజన్ స్నాక్స్‌తో పాటు, స్విగ్గీలో ?100 లోపు లభించే మరిన్ని సులభమైన స్నాక్స్ కేటగిరీలో నూడుల్స్, సూప్స్, పాస్తా వంటి రకాలు కూడా ఉన్నాయి. ఇది, అందుబాటులో ఉండే తక్కువ ధరలు మన రోజువారీ ఆహార ఎంపికలలో ఎంత ముఖ్యమైన భాగంగా మారుతున్నాయో తెలియజేస్తుంది. అమ్మకపు ధరలు ప్లాట్‌ఫారమ్‌లో యాక్టివ్‌గా ఉన్న ప్రమోషనల్ ఆఫర్‌లను బట్టి ప్రాంతాన్ని అనుసరించి మారవచ్చు.

# ట్రాఫిక్ కు అంతరాయశీ లేకుండా వాహనాల పార్కింగ్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం: ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ లోని గాంధీనగర్ ప్రధాన రహదారిలో గల డీసీఎం అసోసియేషన్ పార్కింగ్ స్థలాన్ని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో కలిసి



పరిశీలించి డీసీఎం అసోసియేషన్ సభ్యుల సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రోజురోజుకు పెరుగుతున్న జనాభా, ఇరుకైన రోడ్లు, వాహనాల రద్దీతో పారిశ్రామికవాడలోని వస్తువులను రవాణా చేసే వాహనాల పార్కింగ్ సమస్య జటిలంగా మారిందని, డీసీఎం అసోసియేషన్ సభ్యుల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతోపాటు పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు ఏసీపీ గిరి ప్రసాద్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, గాంధీనగర్ డీసీఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ సమ్మయ్య యాదవ్, ప్రాధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జాఫర్, సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్‌కు అభివృద్ధి కోసం రూ.2.70 కోట్ల వరాలు..

### -ఇస్నాపూర్ అభివృద్ధికి రూ.2.70 కోట్ల పనులు ప్రారంభం..

పటాన్‌చేరు, ఆగస్టు 21 (ప్రజా కలం) ప్రతినిధి

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ రూ. 2.70 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శుక్రవారం రుద్రారం పాశం మైలారం,చిట్కుల్ వార్డుల్లో రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు,అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు రహదారులు,డ్రైనేజీ, పారిశుధ్యం,తాగునీరు,విద్యుత్ వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇస్నాపూర్‌ను అన్ని రంగాల్లో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, గాయత్రి పాండు, కౌన్సిలర్లు పాండు, సంధ్య నవీన్ రెడ్డి, లత వెంకటేష్, రాజు, ఆంజనేయులు, వెంకటేష్, అరుణ్, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, బాబా, అసీయ బేగం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి, కృష్ణ, రాజు, బండ రాజు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..





# ప్రిన్సిపాల్ రూపారెడ్డి కి నివాళి అర్పించిన ట్రస్మా

### పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

### :ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) విద్యార్థుల చేతుల్లో దారుణ హత్యకు గురైన రూపారెడ్డికి తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫర్డబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం గ్రేటర్ కుత్బుల్లాపూర్ కమిటీ ఘనంగా నివాళులు అర్పించారు.

శుక్రవారం కుత్బుల్లాపూర్ రంగారెడ్డినగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు ఈ విధంగా తెగపడటం దారుణమన్నారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు అనుచితంగా ప్రవర్తించడం తరచుగా అక్కడక్కడ వెలుగు చూస్తూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులకు నియంత్రణ లేకపోవడం వాళ్లే ఇలాంటి సంఘటనలకు దారితీస్తుందని వాపోయారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు లాంటి వాటిపై పాఠశాల ఆవరణలో తరచుగా అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు అంతే బాధ్యతాయుతంగా పిల్లల పట్ల వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడమే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లిదండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాలు పేరుతో ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లలకు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈసందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు బిర్రు ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, నర్సింహాలు, సి హెచ్ నర్సింహా గౌడ్, వీరన్న, మండల సంఘం నాయకులు కోలా వెంకటేష్, వినోద్ జాదవ్, దయాకర్ జనార్దన్, శ్రీశైలం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ నిషేధిత భూముల సమస్యను ఈ ప్రజాప్రభుత్వం పరిష్కరిస్తుంది

### -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజా కలం)

పేదల భూములకు రక్షణ కల్పిస్తూ వారికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు శుక్రవారం రోజున హైదరాబాద్ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేరిన భూముల సమస్యపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 22ఏ నిషేధిత భూముల సమస్యపై సుమారు నాలుగు నెలల క్రితం తాను అసెంబ్లీలో ప్రస్తావించానని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కోరినట్లు చెప్పారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, తప్పిదాల కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలోని అనేక భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లిన పరిస్థితి ఏర్పడిందని బీర్ల ఐలయ్య అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు సంబంధిత భూములను 22ఏ పరిధిలో ఉన్నట్లు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సమాచారం పంపడం వల్ల, ఆయా భూములు నిషేధిత భూములుగా నమోదైనట్లు వివరించారు ఏ పేదవాడి భూమిని లాక్కోవడం, ఎవరినీ ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం కాదని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. పేదలకు భూములు అందించి, వారికి ఇళ్లు నిర్మించి ఇచ్చే ప్రభుత్వం కాంగ్రెస్



ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో వాటిని ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని 22ఏ నిషేధిత జాబితా నుంచి అర్హులైన భూములను తొలగించి బాధితులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని బీర్ల ఐలయ్య తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సుమారు 39 వేల కుటుంబాలకు సంబంధించిన భూములు ఈ సమస్యలో చిక్కుకున్నాయని చెప్పారు. ఈ సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. పేదల భూములకు రక్షణ కల్పిస్తూ, వారికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# చందూరులో త్వరలో మహిళా డిగ్రీ కళాశాల

### భవనాన్ని పరిశీలించిన పోచారం శ్రీనివాసరెడ్డి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 21:

చందూరు మండల కేంద్రంలో ప్రతిపాదిత మహాత్మా జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. కళాశాల నిర్వహణ కోసం ఎంపిక చేసిన భవనాన్ని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవన సదుపాయాలు, తరగతి గదుల అనుకూలతతో పాటు విద్యార్థినులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏ మేరకు అందుబాటులో ఉన్నాయనే అంశాలను ఆయన నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. చందూరు మండల కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు కావడం ద్వారా స్థానిక, గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ఉన్నత విద్య మరింత చేరువవుతుందన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే అవస్థలు తప్పి, వారు ఉన్నతంగా రాణించేందుకు ఇది గొప్ప అవకాశమన్నారు. కళాశాల సమర్థవంతమైన నిర్వహణకు,



మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తరఫున అన్ని రకాల అభివృద్ధి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, పీఎస్ఎస్ చైర్మన్ అశోక్, మండల పార్టీ అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు డా. లాల్‌సింగ్, సంజీవ్, ఉమారాణిలతో పాటు సీనియర్ నాయకులు రామిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి, వసంత్‌రావు, బలరామ్ తదితరులు పెద్ద సంఖ్యలో హామీ ఇచ్చి పాల్గొన్నారు.

# నిజాంపేట్ ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడండి

కుత్బుల్లాపూర్ ప్రజాకలం ప్రతినిధి:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండల పరిధి నిజాంపేట్ సర్వే నెంబర్ 103లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో శు



క్రవారం బాచుపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ... బాచుపల్లి మండల పరిధిలోని అనేక చోట్ల ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్లను తరుమారు చేసి కొంతమంది కబ్జాదారులు కబ్జా చేయడం సర్వసాధారణం మారుతుందన్నారు. అదే విధంగా నిజాంపేట్ సర్వే నంబర్ 103ను కూడా తప్పుడు పత్రాలతో రిజిస్టేషన్ చేసుకొని ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేశారని తెలిపారు.. నిజాంపేట్ సర్వే నంబర్ 102,103 మధ్యలో సర్వే నెంబర్ 104లో కొంత బిట్టు ఎలా ఉంటదని ప్రశ్నించారు. కబ్జా అయినా ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నిజాంపేట్ ఏఐటీయూసీ కార్యదర్శి ఆశి.యాదయ్య, కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యకు పరిష్కారం బోరు మోటార్ అందజేత

బొమ్మలరామారం, ఆగస్టు 21 (ప్రజా కలం)

గ్రామ ప్రజలు తాగునీటి సమస్యలు లేకుండా పరిష్కారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా బోరు ఏర్పాటు చేయగా,దానికి అవసరమైన బోరు మోటార్‌ను శుక్రవారం రోజున ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. సర్పంచ్ సంగీ గణేష్ మాట్లాడుతూ బోరు మోటార్ అందుబాటులోకి రావడంతో గ్రామస్తులకు తాగునీటి సమస్యకు పరిష్కారమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ యువకులు, పార్టీలకతీతంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

### - పలు అభివృద్ధి పనులకు భూమి పూజ,

### పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్న వైనం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు విస్తృతస్థాయిలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడంతో పాటు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మండలంలోని మల్లయ్య పల్లి గ్రామంలో బతుకమ్మ మెట్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అలాగే బ్రాహ్మణపల్లి, జంగమయ్యపల్లి, రుద్రారం గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ, నూతన మహిళ సంఘ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే మత్తమాల గ్రామంలో కూడా నూతన ఎస్ హెచ్ జి భవన నిర్మాణానికి భూమి పూజ చేసి, అల్మాజిపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందన్నారు. ముఖ్యంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులను చేపడుతూ ముందుకెళ్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, నూతన పెన్షన్ల మంజూరు, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం వంటి అభివృద్ధి పనులతో నియోజకవర్గం అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. మండలాలు, గ్రామాలు అనే తేడా లేకుండా గిరిజన తండాలలో సైతం అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మదన్మోహన్రావును శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# మహిళపై కాంగ్రెస్ నాయకుడు అఘాయిత్యం

-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
-యాదాద్రి జిల్లా ఆత్మకూర్ మండలం పుల్లాయి గూడెంలో ఘటన
-పోలీసులకు ఫిర్యాదు చేయవద్దని,
పెద్ద మనుషుల సమక్షంలో బాధితురాలిపై ఒత్తిడి
-కేసు పెట్టకుండా ఉంటే అరెకరం భూమి ఇస్తానని ఆశ.



యాదాద్రి/ఆత్మకూర్ (ఏం) ఆగస్టు 21 ప్రజాకలం:
ఇందిరమ్మ ఇల్లుకు,సిమెంట్ బస్తాలు ఇప్పిస్తానని నమ్మించి మహిళపై (లైంగిక దాడి) అఘాయిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలపై కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలి శంకర్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన ఓ మహిళకు ఇంది రమ్మ ఇల్లు మంజూరైంది.ఇంటి నిర్మాణానికి సిమెంట్ బస్తాలు ఇప్పిస్తానని,అన్ని విధాలా సహకరిస్తానని,నమ్మించి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మాలి శంకర్ రెడ్డి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.విషయం బాధితురాలి భర్తకు తెలియడంతో గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు.పోలీసులకు ఫిర్యాదు చేయవద్దని,పెద్ద మనుషుల సమక్షంలోనే పరిష్కరించుకుందామని, ఒత్తిడి తెచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.కేసు పెట్టకుండా ఉంటే అరెకరం భూమి ఇస్తానని ఆశ చూపారని ఫిర్యాదులో తెలిపారు.అందు కు బాధితులు అంగీకరించకపోవడంతో బెది రింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.దీంతో బాధితురాలు భర్తతో కలిసి పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

# నూతన భవనానికి ఆర్థిక సహాయం

మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా కలం)
మాతృదేవోభవ అనాధ ఆశ్రమం నూతన భవనం కోసం నిర్మాణనికి కీ శే మర్రి ముత్యం రెడ్డి కీశే మర్రి పెంటమ్మ రూ,,125,000/- లు ఆర్థిక సహాయం మర్రి



నర్సింహారెడ్డి,సంతోష , అల్లుండ్లు కూతుళ్ళు మనవంల్లు,మనవరాళ్ళు వారి కుటుంబ సభ్యులు అందించారు. మాతృదేవోభవ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టుగిరి చేస్తున్న సేవలు ఎంతో గర్వించదగ్గ విషయం ఈరోజుల్లో సొంత తల్లిదండ్రులకే కొడుకులు చూసుకోలేని పరిస్థితిలో 150 మంది అభాగ్యులను అలానే పాలన చూస్తూ వారికి ఒక గూడు ఉండాలి అనాధ ఎవరు కాదు అని సంకల్పంతో ఈ నూతన భవన నిర్మాణం చేస్తున్నారు. గట్టుగిరిని కూడా అభినందించి ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకుంటే ఆశ్రమని సంప్రదించాలని మర్రి నరసింహారెడ్డి కోరారు. గట్టు గిరి మాట్లాడుతూ అభాగ్యుల కోసం మేము చేస్తున్న నూతన భవన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తోచిన సహాయం వస్తురూపమైన కూడా సిమెంటు స్టీల్ బ్రిక్స్ ఇసుక ఏ వస్తువైనా వారి కోసం నూతన భవనానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు తోచిన సహాయం చేయాలని ఒక రూమ్ నిర్మాణం చేయాలనుకుంటే 1,25000 ఖర్చు అవుతుంది ఆ రూమ్ కి దాతల ఫోటో వారి నేమ్స్ శిలాఫలక పైన పెట్టించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుగిరి వారి బృందం, మర్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కల్వకోల్ గ్రామపంచాయతీని సందర్శించిన మహేశ్వరం మండల ఎంపిడిఓ శారద

మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా కలం)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామపంచాయతీని సందర్శించిన మండల ఎంపిడిఓ శారద గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ తో కలిసి కల్వకోలు గ్రామ పంచాయతీ పనులు జలసిరి పనుల పురోగతి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి నర్సరీని ఈ సందర్భంగా సందర్శించి గ్రామ అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ సి ఆదిత్య, విలేజ్ సెక్రెటరీ వేణు, అనిల్, కొండని లావణ్య, గ్రామ పెద్దలు బక్కని రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పేరు వినపడని రోజంటూ లేదు: నల్లెల్ల కిషోర్

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు టిడిపి క్యాడర్‌ను చూసి భయపడుతున్నాయి

హైదరాబాద్,ఆగస్టు 21 (ప్రజా కలం ప్రతినిధి)
తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు తెలుగుదేశం పార్టీ ప్రస్తావన లేని రోజంటూ లేదని సికింద్రాబాద్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లెల్ల కిషోర్ విమర్శించారు. నగర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు రాత్రి నిద్రలోనూ టిడిపి పేరే కలవరిస్తున్నారని అన్నారు. వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు, 'పచ్చ కాంగ్రెస్' ఆరోపణలు ఆ పార్టీ అంతర్గత విభేదాలను బహిర్గతం చేశాయని కిషోర్ పేర్కొన్నారు.



కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత కుమ్ములాటలను కప్పిపుచ్చుకునేందుకు టిడిపిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సొంత పార్టీలోని విభేదాలకు తెలుగుదేశం పార్టీని ముడిపెట్టడం వారి రాజకీయ అసహనానికి నిదర్శనమని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఐటీ రంగానికి తీసుకొచ్చిన ఊపు, పేదల సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల మదిలో ఇప్పటికీ నిలిచిపోయాయని చెప్పారు. కాంగ్రెస్‌లో టికెట్ల కేటాయింపు, ఆధిపత్య పోరు వంటి అంశాలపై అంతర్గత విభేదాలు కొనసాగుతున్నాయని, వాటిని ప్రతిపక్షాలపైకి నెట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇకనైనా టిడిపిపై రాజకీయ బురదజల్లడం మానుకుని ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాలని నల్లెల్ల కిషోర్ సూచించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ పి. బాలరాజ్ గౌడ్, తడక వినోద్, గుట్ట అనిల్ కురుమ, కరణం కిరణ్, ఇ. భాను ప్రకాష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు పక్క భూ కబ్జా కోరువే

## ఆధారాలతో నిరూపిస్తాం

## అరిగే రమేష్‌పై ఫైర్ అయినా మండల కాంగ్రెస్ నాయకులు

మెదక్ ఆగస్టు 21(ప్రజాకలం ప్రతినిధి)
నువ్వు పక్క భూ కబ్జా కోరువే అని, ఎక్కడ ఏం చేశావో ఆధారాలతో నిరూపిస్తాం అంటూ అరిగే రమేష్ పై ఫైర్ అయినా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. శుక్రవారం కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, కౌడిపల్లి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పోతంశెట్టిపల్లి హనుమమ్మ గార్డెన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ పై అనుచిత వాక్యాలు చేసిన మాజీ జెడ్పిటిసి అరిగి రమేష్ కుమార్ వెంటనే ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో మూడు దశాబ్దాలుగా కొనసాగి సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ వంటి పదవులు అనుభవించి నేడు అదే పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. జిల్లా నాయకుడు ఆంజనేయులు గౌడ్‌ను బ్రోకర్‌గా సంబోధించడం తీవ్రంగా



ఖండిస్తున్నానని వారు తెలిపారు. అనంతరం కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రంగంపేట గ్రామం మండలం కాకుండా అడ్డుకుంది మీరు కాదా అని అరిగి రమేష్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. రంగంపేట గ్రామం మండలం అయితే ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్, పోలీస్ స్టేషన్, కళాశాలలు ఇతర ఆఫీస్ కార్యాలయాల వంటి అభివృద్ధి జరిగేది. 30 ఏళ్లలో రంగంపేటకు ఏం అభివృద్ధి చేశావో ప్రజలకు సమాధానం చెప్పాలంటూ వారు సవాల్ విసిరారు. యువకులను పేకాటకు బానిసలుగా చేసి తప్పుదోవ పట్టిస్తూ వాళ్ల జీవితాలతో చెలగాటం ఆడుతుంది మీరు కాదా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై, జిల్లా నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అనుచిత వాక్యాలు చేసే స్పీడు రంగంపేట గ్రామాన్ని మండలంగా ఎలా చేయాలో స్పీడ్ పెంచాలని వారు తెలిపారు. అరిగే రమేష్ ఆస్తులకు సంబంధించి త్వరలో జిల్లా కలెక్టర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ వెంకట్ గౌడ్, చిన్న ఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, అంసాన్ పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, చిన్న ఘనపూర్ పిఎసిఎస్ చైర్మన్ నాగయ్య, సంగాయిపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గౌడ్, రంగంపేట పిఎసిఎస్ డైరెక్టర్ ఏర్పుల రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల యేసు రాజు, బిసిసి అధ్యక్షులు బండి మల్లేశం, కొంగోడు మాజీ సర్పంచ్ సామెల్, రంగంపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలుక ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

రంగంపేట గ్రామ ఫ్రెండ్స్ యూత్ భవనం 20,30 సంవత్సరాల ఏజ్ ఉన్న యువకుల పేరు మీద రిజిస్ట్రేషన్ ఉండాలి కానీ సుమారు 60 సంవత్సరాలు ఉన్న అరిగే రమేష్ పై ఉండడం సిగ్గుచేటు అని మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన చేసిన అన్యాయాలు అక్రమాలు చాలా ఉన్నాయని వారన్నారు.



అరిగే రమేష్ కుమార్ భూ కబ్జా కోరే అని గత సర్పంచి ఎలక్షన్లో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నది వాస్తవమే అరిగే రమేష్ కుమార్ చేసిన భూ కబ్జాలను అంత ఇంత కాదు ఎక్కడ చూసిన అతని ఆస్తులే కనిపిస్తాయని రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొంద కృష్ణ అన్నారు. సాయిలు అనే వ్యక్తి దగ్గర మూడు గుంటల భూమి కొన్ని 10 గుంటల భూమి అమ్ముకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు పై కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని వారు గొంద కృష్ణ హెచ్చరించారు





అరిగే రమేష్ మీ భార్య దేవత, పెళ్ళాం బిడ్డలపై చిల్లర రాజకీయాలు మేము చెయ్యము అని మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్ముల రవీందర్ గౌడ్ అన్నారు. గౌడ నాయకుని పట్టుకొని బ్రోకర్ పనిచేస్తుండు అనడానికి సిగ్గు ఉందా అని వారు ప్రశ్నించారు. నీ ఫామ్ హౌస్ లో పేకాట పెట్టి ఎంతమంది ప్రాణాలు తిన్నావు అని వారన్నారు. ఆంజనేయులు గౌడ్ పై బ్రోకర్ అన్న పదాన్ని వెనక్కి తీసుకోవాలని వారు హెచ్చరించారు.

# ప్రపంచ జానపద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## జిల్లా నలుమూలల నుంచి జానపద కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: ఎర్రవల్లి శ్రీనివాస్

సిద్దిపేట:21 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి )
ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శనివారం స్థానిక పాత బస్టాండ్ నుంచి దూది మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు వివిధ జానపద కళారూపాలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సభలో కళాకారులు తమ అభిప్రాయాలను వెల్లడించనున్నట్లు చెప్పారు.ఆధునిక సాంకేతికత, మారుతున్న జీవన విధానం కారణంగా అనేక సంప్రదాయ జానపద కళారూపాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన జానపద కళలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.జానపద కళాకారులను ప్రోత్సహించడంతో పాటు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా నలుమూలల నుంచి జానపద కళాకారులు,ఉద్యమ కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి దాసు,రాష్ట్ర కమిటీ సభ్యులు కుంచం శ్రీనివాస్,పిల్లిట్ల భుజంగం,జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, చిన్నగుండవెల్లి తదితరులు పాల్గొని పిలుపునిచ్చారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com